ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -209 | పేజీలు - 12 వెల - 03/- | శుక్రవారం 7 నవంబర్ 2025

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

## డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష

**సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు**


**డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు**

**డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి**

**శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి**



**అమరావతినవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు,మిగతా 2లో...



# వందేమాతరానికి 150 ఏళ్లు

**ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు**

**నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని**



**న్యూఢిల్లీ,నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచిమిగతా 2లో...

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

**ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి**



**పాట్నా,నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు.
మిగతా 2లో...

# రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి బట్టబయలు..

## లంచాల అడ్డాగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు.. ఏసీబీ కొరడా




# ర్యాలీతో చంద్రబాబుకు షాకిద్దాం..

**ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ**

**12న పెద్ద ఎత్తున ఆందోళనలు,ర్యాలీలు చేపడతాం**

**చంద్రబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగన్**



**అమరావతి,నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం.మిగతా 2లో...

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా

# సంతకాల సేకరణ

**సేకిరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా**

**జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల**



**విజయవాడనవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కుల్లో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. మిగతా 2లో...

# ఏపీ హైకోర్టులో పలు ప్రభుత్వ సంస్థలకు కొత్త స్టాండింగ్ కౌన్సిళ్ల నియామకం

**ఏపీ హ్యాండీక్రాఫ్ట్ కార్పొరేషన్‌కు బసు నాంచారయ్య నాయుడు**

**ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తరపున జి.సాయి నారాయణరావు**


**ఆర్‌జీయూకేటీకి ఎం.శివకుమార్ నియామకం**

**పద్మావతి మహిళా వర్సిటీకి వల్లభనేని శాంతి శ్రీ**

**వివిధ ఆశ్రమ పాఠశాలల సొసైటీలకు తర్లాడ వినోద్‌కుమార్**




# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది



**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**

**గెలవడం కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లకే అవసరం**

**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

**హైదరాబాద్,నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. మిగతా 2లో...

# ఈగిల్ వ్యవస్థతో గంజాయిరహితఎపి

**దాడులతో మారుతున్న పరిస్థితులు**

**డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం**

**పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు**

**వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**



**అమరావతి,నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-** ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు.మిగతా 2లో...

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీసుకొస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధీ బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

## ర్యాలీతో చంద్రబాబుకు షాకిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ.20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల మందికి ఉపాధి కల్పించాం, అని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7న తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

## ఏపీ హైకోర్టులో పలు ప్రభుత్వ సంస్థలకు కొత్త స్టాండింగ్ కౌన్సిళ్ల నియామకం

**అమరావతి, నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు ప్రభుత్వ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాల తరఫున వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లను నియమించింది. ఈ మేరకు పలువురు న్యాయవాదులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై ఆయా సంస్థలకు సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాలను వీరు పర్యవేక్షించనున్నారు.

నియమితులైన వారి వివరాల్లోకి వెళితే.. ఏపీ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బసు నాంచారయ్య నాయుడును నియమించారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తరఫున జి. సాయి నారాయణరావు, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (%=+ఖఖ%) తరఫున ఎం. శివకుమార్ వాదనలు వినిపించనున్నారు.

అలాగే, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా వల్లభనేని శాంతి శ్రీ నియమితులయ్యారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని ఏపీ గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సొసైటీలతో పాటు ఏపీ ఆశ్రమ పాఠశాలల సొసైటీకి కలిపి న్యాయవాది తర్లాడ వినోద్‌కుమార్‌ను స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి రానున్నాయి.

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం

పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే

నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్థంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ్గ÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయిరహిత ఎపి

(మొదటి పేజీ తరువాయి)

గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్లో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని

జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది.

# రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి బట్టబయలు..

## లంచాల అడ్డాగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు.. ఏసీబీ కొరడా

**రాష్ట్రవ్యాప్తంగా 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ మెరుపుదాడులు**

**అవినీతిపై వరుస ఫిర్యాదులతో రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ**

**భారీగా లెక్కల్లో చూపని నగదు స్వాధీనం.. రిజిస్ట్రేషన్లలో అక్రమాలు గుర్తింపు**

**అమరావతి, నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) రంగంలోకి దిగింది. రాష్ట్రవ్యాప్తంగా కీలకమైన 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై బుధవారం ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించింది. విజయనగరం నుంచి చిత్తూరు వరకు పలు జిల్లాల్లో చేపట్టిన ఈ ఆకస్మిక సోదాల్లో లెక్కల్లో చూపని భారీ నగదుతో పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అనేక అక్రమాలు, రికార్డుల్లో తేడాలను అధికారులు గుర్తించారు.విశాఖపట్నంలోని పెదగంట్యాడ, మధురవాడ, జగదాంబ సెంటర్‌తో పాటు విజయనగరం జిల్లా భోగాపురం, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, పల్నాడు జిల్లా నరసరావుపేట, ప్రకాశం జిల్లా ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, సత్యసాయి,




అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లోని ప్రధాన కార్యాలయాల్లో ఈ తనిఖీలు జరిగాయి. భోగాపురం, జగదాంబ సెంటర్, ఇబ్రహీంపట్నం, ఒంగోలు, నెల్లూరు, నరసరావుపేట కార్యాలయాల్లో రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు అనధికారిక నగదు లభించిందని ఏసీబీ డీజీ అతుల్ సింగ్ తెలిపారు. ఈ సొమ్మును లంచాలు, అనధికారిక లావాదేవీల రూపంలో సేకరించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

**బట్టబయలైన అక్రమాలు**

ప్రధానంగా 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' విధానంలో ఎక్కువ అవకతవకలు జరుగుతున్నట్లు ఏసీబీ గుర్తించింది. కలెక్టర్ అనుమతి లేకుండా నిషేధిత జాబితాలోని భూములను రిజిస్టర్ చేయడం, లంచాలు ఇవ్వని వారి ఆస్తుల డాక్యుమెంట్లను పెండింగ్‌లో పెట్టడం, నాన్-జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ల విక్రయాల రిజిస్టర్లలో అవకతవకలను అధికారులు కనుగొన్నారు. పలుచోట్ల ఏసీబీ అధికారులను చూడగానే డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేటు వ్యక్తులు పరారయ్యారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ, అన్నమయ్య జిల్లా రాజంపేటలో డాక్యుమెంట్ రైటర్లు తమ ల్యాప్‌టాప్‌లు, దస్తావేజులను అక్కడే వదిలేసి పరుగులు తీశారు.

**డబ్బులు విసిరేసి, వాష్‌రూమ్‌లో దాచి..**

ఒంగోలు కార్యాలయంలో అయితే ఏసీబీ బృందాలను చూసి కొందరు సిబ్బంది మొదటి అంతస్థు నుంచి కిందకు డబ్బు విసిరేయగా, మరికొందరు వాష్‌రూమ్‌లో దాచిపెట్టారు. అక్కడ సుమారు రూ.48 వేల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నంలో ఓ అధికారి బీరువాలో రూ.74,600, రేణిగుంటలో కార్యాలయ స్వీపర్ వద్ద రూ.6,500 పట్టుబడింది. పలు కార్యాలయాల్లో అనధికారికంగా ప్రైవేటు వ్యక్తులు పనిచేస్తున్నట్లు కూడా గుర్తించారు.ఈ దాడులపై ఏసీబీ డీజీ అతుల్ సింగ్ మాట్లాడుతూ, "సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు చేపట్టాం. రికార్డుల పరిశీలనలో చాలా తేడాలు గుర్తించాం. పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. అవినీతిపై ప్రజలు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న రికార్డులను, నగదును ఏసీబీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# దివ్యాంగులకు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి

## దివ్యాంగులకు ఉచిత త్రీవీలర్ మోటార్ సైకిళ్లు -అర్హులైన దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవాలి

### :-కురువ.రమేష్ (ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ు% నియోజవర్గ టిడిపి యువ నాయకుడు)

**పాములపాడు నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ు% నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ మన రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప కృషి చేస్తున్నారని, దివ్యాంగులకు ఉచితంగా రెట్రోఫిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు అందజేస్తున్నారని, అర్హులైన వాళ్లు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.



ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు %ు% ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్-కే.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోఫిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు కూటమి ప్రభుత్వం అందజేయనుందని, అర్హులైన వారు 25.11.2025 లోపు ఆన్ లైన్ లో ధరఖాస్తుచేసుకోవాలన్నారు. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, ఆపై ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు మరియు కనీసం 10 వతరగతి పాసై, స్వయం ఉపాధితో జీవించే వారు, 18 నుంచి 45 సంవత్సరాలలోపు వయసు ఉండి, 70 శాతం అంగవైకల్యం గలవారు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు అర్హులని తెలిపారు. దరఖాస్తులు చేసుకోవడానికి, మరిన్ని వివరాలకు www.apdascac.ap.gov.in వెబ్ సైట్ ని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ టెలిగ్రామ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ %ు% నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ కోరారు.

# మృతుని కుటుంబానికి ఆలయ అధికారులు చేయూత

**బండి ఆత్మకూరు, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):-** మండల పరిధిలోని సంత జూటూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి రాముల వారి ఆలయంలో స్వీపర్గా పనిచేస్తున్న యలగల గుర్రప్ప 67 అనారోగ్యం కారణం చేత గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు చేయూత అందించారు.గ్రూపు దేవాలయాల ఈవో నాగప్రసాద్ ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది నాగరాజు స్థానిక టిడిపి నాయకులు, గ్రామ సర్పంచ్ ఎలగల రామచంద్రుడు పలచాని మహేశ్వర్ రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీనివాసరెడ్డిలతో కలిసి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గుర్రప్ప అంతిమ సంస్కారాల కోసం ప్రభుత్వం అందించే రూ పదివేల నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ శాఖ ద్వారా ఆ కుటుంబానికి వచ్చే ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు.



ఆలయ స్వీపర్ కుటుంబానికి 10000 ఇస్తున్న దృశ్యం

# భక్త కనకదాసు జయంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించండి

### టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు పి. తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
ఈ నెల 8వ తేదీన శ్రీ భక్త కనకదాసు జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పార్టీ శ్రేణులను కోరారు.జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ భక్త కనకదాసు తన భక్తి కీర్తనల ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని చాటారని, ఆయన జన్మదిన వేడుకలను కర్ణాటక, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. కనకదాసు కీర్తనలకు శ్రీకృష్ణుడు స్పందించి ఉడుపి గుడిలో విగ్రహం వెనక్కి తిరిగిన పౌరాణిక సంఘటనను స్మరించారు.భక్తుని స్ఫూర్తిని స్మరించుకునే ఉద్దేశంతో విగ్రహ ప్రతిష్ఠలు, జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకలకు పోలీసు, స్థానిక యంత్రాంగం సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# కె.సి. ఆయకట్టుకు అన్యాయం ఆపాలి

### కర్ణాటక చర్యలపై టిడిపి నేతల ఆగ్రహం

### చిక్కమందోలి, చిలకలపర్వి బ్రిడ్జ్‌కమ్ బ్యారేజీలను విరమించుకోవాలని విజ్ఞప్తి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన చిక్కమందోలి, చిలకలపర్వి బ్రిడ్జ్‌కమ్ బ్యారేజీలను వెంటనే నిలిపివేయాలని తిక్కారెడ్డి, బస్తిపాటి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలతో దాదాపు 3 టి.యం.సి.ల నీటిని లిఫ్ట్ చేసుకునే యత్నం చేస్తున్న కర్ణాటక చర్యల వల్ల కర్నూలు జిల్లాకు సాగు, త్రాగునీరు దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే అప్పర్ భద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులతో తెలుగు రాష్ట్రాలకు కర్ణాటక అన్యాయం చేసిందని గుర్తుచేస్తూ, ఈ కొత్త నిర్మాణాలు చేపడితే రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.



# జీ.జీ.హెచ్‌లో రోగుల ఆరోగ్యం కోసం కొత్త సప్తవర్ణ దుప్పట్లు

### ప్రతి 60 ఉతుకుల తర్వాత దుప్పట్లు మారుస్తూ పరిశుభ్రతపై దృష్టిం డా. కె. వెంకటేశ్వర్లు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో లియోటెక్ ప్రాసెసర్ ఆధ్వర్యంలో నూతన స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %ు% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,"2017 మే 24 నుంచి ప్రతి 60 ఉతుకుల తర్వాత దుప్పట్లు మార్చే విధానం అమలులో ఉంది. ఈరోజు నుండి తిరిగి నూతన దుప్పట్ల వినియోగం ప్రారంభమవుతోంది. ఇది రోగుల పరిశుభ్రతకు దోహదం చేస్తుంది," అన్నారు.అలాగే ఆయన, ప్రతి విభాగంలో పేషెంట్లకు ప్రతిరోజూ ఒక బెడ్‌షీట్ అందించాలన్నదీ, ప్రతి రంగు దుప్పట్లు ఐడెంటిఫికేషన్ కోసం వాడాలన్నదీ నర్సింగ్ సూపరిండెంట్‌కి ఆదేశించారు.కార్యక్రమంలో సి.ఎస్.ఆర్ ఎం.ఓ డా. పద్మజ, ఆర్.ఎం.ఓ డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరిండెంట్ సావిత్రిబాయి, లియోటెక్ మేనేజర్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌ల తనిఖీలు

### - ఆకతాయిలపై కఠిన చర్యలు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**కర్నూలు జిల్లా వ్యాప్తంగా పోలీసులు యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను తనిఖీ చేస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ మరియు ఆకతాయి ప్రవర్తనకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థినులు, విద్యార్థులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించవచ్చు. లేదా డయల్ 112 లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యాసంస్థల వద్ద నిఘా ఉంచి, ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. విద్యార్థుల భద్రత పోలీసుల ప్రధాన ప్రాధాన్యత అని అధికారులు స్పష్టం చేశారు.





# డ్రైవర్ అన్నలు మీకు నమస్కరించి చెబుతున్నాను

# ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు.

### -మద్యం సేవించి, ఓవర్ స్పీడ్ తో, నిదుర మబ్బులో వాహనాలు నడపవద్దు

### :- కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు).

**పాములపాడు నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు లోని, సేవా భారతి (వైఆర్డిఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు -కలబండి.అంకన్న దేశంలోని, ఆంధ్ర,తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో వాహనాలు నడిపే డ్రైవర్ అన్నలందరికీ నమస్కరించి చెప్తున్నాను ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం మాడవద్దు, మద్యం సేవించి, ఓవర్ స్పీడుతో, నిదుర మబ్బులో ఆ జాగ్రత్తగా వాహనాలు నడపవద్దన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు-కలబండి. అంకన్న మాట్లాడుతూ డ్రైవరన్నలు మీ కష్టాలు మాకు తెలుసు కానీ, మితిమీరిన వేగం, భాద్యత లేకుండా తాగి నడపడం, నిద్రమత్తులో ఏదో రేసుల్లో పాల్గొనే వాళ్లకు వరల్డ్ కప్పు, గోల్డ్ మెడల్ ఇచ్చేటట్టు మీరు పోటీలు పడి మరీ అతి ఉత్సహంతో, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం వలన ముఖ్యంగా మొన్న కర్నూలు లో, ఈరోజు చేవెళ్ళలో అంతకు ముందు నెల్లూరు సంగం దగ్గర కంకర టిప్పర్ యాక్సిడెంట్ లలో, ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఎన్ని కుటుంబాలను కకలా వికలం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ డ్రైవరన్న( ఏ టైర్ బ్లాస్టో, లేక ఏ సాంకేతిక లోపమో వల్ల ఐతే దేవుడు అక్కడి దాకా రాసి పెట్టి ఉన్నాడులే అనుకోవడం సహజం అన్నారు. కానీ ఈ దుర్ఘటనలలో మీ నిర్లక్ష్యం, మీ అబద్రత, మీ అత్యుత్సహం (బలే తోలా వయ్యా, బలే తిప్పవయ్యా, బలే తొందరగా తీసుకోపోయావయ్య అనే పొగడ్తల కోసం) ఓ డ్రైవరన్నలు మొన్న ఆ బస్సు, ఈరోజు ఈ బస్సు అందులోని ప్రయాణికులు, వారి కుటుంబాలు ఆలోచిస్తే గుండె బరువెక్కి పోతుందన్నారు. నా రెండు చేతులు జోడించి కాదు, కాదు అందరి చేతులు జోడించి బతిమాలుతున్నాం జాగ్రత్త డ్రైవరన్నలు మీరు, మీ కుటుంబాలు, మేము మా కుటుంబాలు కూడా బాగుండాలంటే అది మీ చేతులలో ఉందన్నారు.డియర్ యూత్, డ్రైవర్లు దయచేసి తాగి డ్రైవ్ చెయ్యొద్దు అన్నారు. మొన్న చూడు ఆ అబ్బాయి తాగడం వలన తన ప్రాణమే కాదు ఇతరుల ప్రాణాలు పోవడంలో కూడా కారకుడు అయ్యాడన్నారు. దయచేసి మనకే కాదు, ఇతరులకు ఆని కలగకుండా, ఇబ్బంది కలుగకుండా ఉందాం అన్నారు. ఐతే అయ్యింది లేటే కదా నిదానంగా, జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. కానీ మన పేరుకి ముందు "లేట్ " పలానా లేట్ పలానా అని వచ్చేకంటే మహా అంటే తిడతారు, లేదంటే కొడతారు మరీ లేదంటే శాలరీ కట్ చేస్తారు అంతేగాని ప్రాణం తియ్యరు కదా అన్నారు. మన ప్రాణం దేవుడి చేతిలో ఉంది అది ఆయన తీసుకునే వరకు వేయిట్ చేద్దాం అని అన్నారు. ఏ విధంగా అయినా కూడా ప్రయాణికుల ప్రాణాలు గాని, మన ప్రాణం గాని మన చేతుల్లో ఎట్టి పరిస్థితిల్లో పోకూడదు కాబట్టి మీకు చేతులు జోడించి, నమస్కరించి చెబుతున్నాను జాగ్రత్తగా డ్రైవింగ్ చేయండి అన్నారు.





## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు

# అఖిల భారత సర్వీసుల అధికారుల బృందం సందర్శన





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఈ రోజు అఖిల భారత సర్వీసుల అధికారుల బృందం సందర్శించింది. తెలంగాణ రాష్ట్రంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి) లో శిక్షణ పొందుతున్న 15 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐ సి ఏ ఎస్, ఐ ఎస్ ఎస్) ఈ బృందంలో పాల్గొన్నారు.సందర్శన సందర్భంగా అధికారులు ఓపీ ఐపీ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరికరాలు, ప్రభుత్వ పథకాల అమలు, మరియు సదుపాయాలపై సమగ్రంగా తెలుసుకున్నారు.ఆసుపత్రి సూపరిండెంటు డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మన అందరి ప్రధాన లక్ష్యం కావాలి. సానుకూల దృక్పథంతో పనిచేస్తూ, సేవా భావంతో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని సూచించారు.అఖిల భారత సర్వీసుల అధికారుల బృందం ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్, న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్, సూపర్ స్పెషాలిటీ విభాగం తదితర విభాగాలను కూడా సందర్శించింది.ఈ కార్యక్రమంలో అధికారులు, ఆసుపత్రి ఆర్ ఎం ఓ. డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

### ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ గురువారం కర్నూలు పట్టణంలోని సీ క్యాంపు సమీప ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై ట్రాఫిక్ నమూనా (డెమో) ద్వారా అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లను ప్రత్యేకంగా ఆహ్వానించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సీఐ మన్సూరుద్దీన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి," అని అన్నారు.వాహనాలను ఎప్పుడు ఓవర్‌టేక్ చేయాలో, ఎప్పుడు చేయకూడదో వివరించారు.మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్‌ఫోన్ వాడకాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. అలాగే, ఆటోలను రోడ్ల వెంట ఎక్కడ పడితే అక్కడ నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు.





ప్రతి డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత వహించాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.



# మహిళలు, విద్యార్థులు శక్తి ఆప్ ద్వారా రక్షణ పొందవచ్చు





### కర్నూలు జిల్లా శక్తి టీం

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
జిల్లా వ్యాప్తంగా మహిళలు, విద్యార్థులు ఆపత్కాలంలో శక్తి ఆప్ సేవలను సద్వినియోగం చేసుకొని తమ రక్షణను పొందవచ్చని కర్నూలు జిల్లా శక్తి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ ఎం. మహబూబ్ ఖాన్, కానిస్టేబుల్ ఆర్.కె. నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో శక్తి ఆప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.
అందులో భాగంగా గురువారం కర్నూలు రూరల్ పరిధిలోని పంచలింగాల గ్రామంలోని ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీస్ గర్ల్స్ స్కూల్‌లో సుమారు 250 మంది విద్యార్థినులకు, స్కూల్ సిబ్బందికి శక్తి ఆప్‌పై అవగాహన కల్పించారు. శక్తి ఆప్ అత్యవసర సమయాల్లో మహిళలకు, విద్యార్థులకు రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 కు కాల్ చేయడం లేదా మెసేజ్ పంపడం ద్వారా పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపడతారని వివరించారు. అలాగే, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా క్రింది హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు:
ఎమర్జెన్సీ డయల్-112, ఉమెన్ హెల్ప్‌లైన్-181, చైల్డ్ హెల్ప్‌లైన్-1098, సైబర్ హెల్ప్‌లైన్-1930.
విద్యార్థినులకు మహిళల భద్రత, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో వంచన, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్రభావం, శక్తి యాప్ వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా శక్తి టీం సభ్యులతో పాటు వన్‌స్టాప్ సెంటర్ ఏఎస్ఐ శ్రీనివాసులు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి సి. హెచ్. సీత, సిబ్బంది పాల్గొన్నారు.

# డేటా ఆధారిత పాలనతో సుపరిపాలన లక్ష్యం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన "డేటా ఆధారిత పాలన" సదస్సులో మంత్రులు, ప్రధాన కార్యదర్శులు, విభాగాధిపతులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.
సదస్సును ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి పౌరులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అదే కూటమి ప్రభుత్వ విజన్ అని, దానిని సాధించేందుకు ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
గ్రామ సచివాలయాలను విజన్ యూనిట్లుగా మార్చి సమర్థవంతమైన పాలన అందించాలన్నారు. ఇటీవల తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగామని గుర్తుచేశారు.




డేటా ఆధారిత పాలన ఇప్పుడు అత్యంత కీలకమని, క్వాంటం కంప్యూటర్ వ్యవస్థను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా వనరుల సమర్థ వినియోగం జరుగుతోందని పేర్కొన్నారు.
గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ, సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.




2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా నెలలవారీ, త్రైమాసిక ప్రణాళికలతో అధికారులు పనిచేయాలని, ప్రతీ నియోజకవర్గానికి సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.
ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించి శాఖలకు అప్పగిస్తున్నామనీ, దాని ఆధారంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2025కు సిద్ధం కావాలి

### రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ – 2025 కు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు.
గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి %ఒ% కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం నియోజకవర్గ ఈఆర్వో %ఒ% జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ "ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. లోపరహిత ఓటర్ల జాబితా రూపకల్పనకే ప్రధాన లక్ష్యం కావాలి, అని సూచించారు.




అలాగే, బూత్ లెవెల్ అధికారులకు బి ఎల్ ఓ ఎస్. మరియు రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లకు తగిన శిక్షణ ఇవ్వాలని, పెండింగ్ ఫారమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మరణించిన వారు, డూప్లికేట్ ఓటర్లు, చిరునామా మారిన వారిని గుర్తించి, నిర్ణీత ఫారమ్‌ల ప్రకారం తొలగించాలని ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ




జిల్లాలో ఎస్ ఐ ఆర్%-%2025కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. 18 ఏళ్లు నిండిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలి. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి లోపరహిత ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి, అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఎస్‌డీసీ అనురాధ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
విద్యార్థులు, ప్రయాణికుల ప్రాణ భద్రతను కాపాడటం ప్రతి డ్రైవర్ బాధ్యత అని జిల్లా పోలీసు అధికారి విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు కళాశాలలు, పాఠశాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. పాఠశాల, కళాశాల బస్సులు, ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, ప్రయాణికులను ఎక్కించుకోవడం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాహనాలు ఓవర్‌లోడ్, ఓవర్‌స్పీడ్‌తో నడపరాదని, రాంగ్ రూట్లలో ప్రయాణించరాదని సూచించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.
డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అదేవిధంగా ఆటోలను రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ నిలపరాదని, ఇది ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ ప్రయాణికులను, విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.




## విశ్వశాంతి యాగంలో ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, నవంబర్, 6(,రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ కృష్ణ కాలచక్రం, 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హోమంలో 6వ రోజు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. 14 రోజుల పాటు జరిగే ఈ మహా యజ్ఞంలో భాగంగా లక్ష్మీ కుబేర లక్ష్మీనరసింహ ధన్వంతరి హోమములు పాల్గొని, పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.



## కర్నూలు బి క్యాంపు డిగ్రీ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు

### జాతీయ న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి సూచనల మేరకు, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో గురువారం కర్నూలు బి క్యాంపు డిగ్రీ కాలేజ్ ఫర్ మెన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. సైబర్ చట్టాలు, ఉచిత న్యాయ సేవలు, ప్రజల న్యాయ అవగాహన పెంపుదలపై విద్యార్థులకు విపులంగా వివరణ ఇచ్చారు. అనంతరం న్యాయ సేవల పథకాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు జడ్జి చేతుల మీదుగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ఇందిరా శాంతి, వైస్ ప్రిన్సిపల్ హేమంత్, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ఫక్రునిషా బేగం, డాక్టర్ వింధ్యవాసినీ దేవి, నాగరాజు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో బుధవారపేటలో కార్యక్రమం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 6)** నగరంలోని 14వ వార్డు బుధవారపేటలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం బాధ్యత వహించాలి. విద్య, వైద్యం రంగాలను ప్రైవేట్ చేతుల్లోకి అప్పగించడం ప్రజలపై భారమవుతుంది. వైఎస్ఆర్సీపీ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు నాయకులు మంజులత, మహీంద్రా, నరేంద్ర, సుజాత, సునీత, వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### -అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే




**ఎమ్మిగనూరు, నవంబర్, 6, (రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు కుర్ని కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డులకు సంబంధించిన ప్రజలతో అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వంలో మంచి ప్రభుత్వం అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, పట్టణ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇంచార్జిలు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైసిపి ఇన్చార్జిని సన్మానించిన గుడికల్ గ్రామస్తులు



**ఎమ్మిగనూరు, నవంబర్, 6,(రిపబ్లిక్ న్యూస్):**
మండల పరిధిలోని గుడికల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు, వైసిపి నూతన ఇన్చార్జి రాజీవ్ రెడ్డిని గుడేకల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు రాజీవ్ రెడ్డిని పూలమాలవేసి శాలువాతో సత్కరించారు, అనంతరం రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మన అధినేత జగన్ ను 2029 లో ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టమే మన బాధ్యతని ఏ కార్యకర్త ఇబ్బందులకు గురైన మేము వెన్నంటే ఉంటామని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో, మద్రి సూరి టఅలియాస్ డాన్‌ఊ,మద్రి కర్ణ, హుసేని, శాంతిరాజు, కర్రెన్న, నాగరాజు, బుడ్డ మారెప్ప కుమారుడు శాంతి, రాజు,శాంతి, తేజ చిన్న, తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో ఘనంగా కార్తిక వన సమారాధన






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 6: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ మండలం పల్లగిరి గ్రామ శివారులోని మామిడి తోటలో గురువారం నాడు చందర్లపాడు మండలానికి చెందిన డ్వాక్రా గ్రూపు వివో ఎ సభ్యులు ఘనంగా కార్తిక వన సమారాధన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "కార్తిక మాసం ఆధ్యాత్మికతకు, ప్రకృతిపట్ల కృతజ్ఞతకు ప్రతీక. మహిళలు ఈ తరహా వన సమారాధనల ద్వారా ఐక్యత ను, ఆచారాలను, సాంప్రదాయా లను కొనసాగించడం ఆనంద దాయకం. గ్రామీణ మహిళలు స్వయంసహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా, సామాజికంగా బలపడుతున్న తీరు ప్రశంస నీయం," అని తెలిపారు.కార్యక్రమంలో చందర్లపాడు మండల పరిషత్ అధికారులు, డ్వాక్రా గ్రూపుల ప్రతినిధులు, మహిళా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నందిగామలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మొత్తం 59 మంది లబ్ధిదారు లకు రూ.31,83,832 విలువైన ఆర్థిక సహాయ చెక్కులు అంద జేశారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అవసరంలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా మద్దతు అందించడం ఎంతో సంతృప్తికరమైన విషయం," అని పేర్కొన్నారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, స్థానిక ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం
### - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట నియోజకవర్గం, నందిగామ మండలం, దాములూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మంద రామారావు కుమారుడు మంద హరికృష్ణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. హరికృష్ణ పార్టీకి అంకితభావంతో పనిచేసి, ప్రజల్లోకి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను చేర్చేందుకు కృషి చేశారు. హరికృష్ణ మరణంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందు లను ఎదుర్కొంటున్న నేపథ్యం లో, గ్రామ మరియు మండల నాయకులు ఈ విషయాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పార్టీ అధిష్ఠానానికి తెలియజేయగా, తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం వెంటనే స్పందించి రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేసింది.గురువారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దాములూరు గ్రామానికి వెళ్లి, హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చి, ఆ తర్వాత ఆయన కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కును స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "కార్యకర్తల సంక్షేమం తెలుగుదేశం పార్టీకి అత్యంత ప్రాధాన్యత. కార్యకర్త లు పార్టీ బలమైన ఆధారం. హరికృష్ణ వంటి నిజమైన కార్యకర్తల సేవలను పార్టీ ఎప్పటికీ మరచిపోదు," అని అన్నారు. హరికృష్ణ కుటుంబా నికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, మంత్రి నారా లోకేష్ కు, మరియు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన తాతయ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తన్నీరు వీరయ్య కుమారుడు తన్నీరు నాగబాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాగబాబు అకాల మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బాధిత కుటుంబా నికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. పార్టీ అధిష్ఠానానికి సమాచారం అందజేసి, కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కును నాగబాబు కుటుంబ గృహంలో స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల టీడీపీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చుండు వాసును పరామర్శిం చిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ గురువారం నాడు రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన తెదేపా సీనియర్ నేత, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు చుండు వాసు ప్రస్తుతం నందిగామ పట్టణంలోని కేఎంఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భం గా ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాస్పిటల్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు. చుండు వాసు ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యు లను అడిగి వివరాలు తెలుసు కున్నారు. ఎమ్మెల్యే సౌమ్య ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లోఓల్టేజ్ సమస్య ఎక్కడైనా ఉంటే తక్షణమే పరిష్కరించాలి





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి.పుల్లా రెడ్డిగురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్ఈలు, ఈఈలతో పీఎం సూర్య ఘర్, రెవెన్యూ కలెక్షన్స్, సైక్లోన్ డ్యామేజెస్, ఆర్డీఎస్ఎస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో పి.పుల్లా రెడ్డి:రెవెన్యూ వసూళ్లను 100% సాధించాలని ఆదేశించారు.వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ,లోఓల్టేజ్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు.పీఎం సూర్య ఘర్ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీల గురించి అవగాహన కల్పించి, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవా లని ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.సమావేశంలో ఏపీసీపీడీసిఎల్ డైరెక్టర్లు మురళీ కృష్ణ యాదవ్, టీ.వి.ఎస్.ఎన్.మూర్తి, వెంకటేశ్వర్లు, సి.జి.ఎమ్. లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాదు కు సన్మానం



**గుత్తి నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఎమ్మార్పీఎస్‌నాయకుడు అంజన్ ప్రసాద్ కు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా వారిని గుత్తి ఆర్ అండ్ బి బంగ్లా నందు ఘనంగా సన్మానించినా తెగదొడ్డి తిమ్మారెడ్డి అనంతపురం జిల్లా బిజెపి కిషన్ అధ్యక్షుడు అభినందించి అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి అంజన్ ప్రసాద్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు..


## కరాటే ఛాంపియన్లను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు మరియు కోచ్, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాయింట్ సెక్రటరీ %జు%.పూజ నవంబర్ 1,2 తేదీల్లో మైసూరులో జరిగిన ఆల్ ఇండియా షిటో ర్యూ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో పాల్గొని అద్భుత ప్రదర్శనతో విజేతలుగా నిలిచారు.
**విజేతలు :**.కర్తికేయ – కూమిటే విభాగం లో గోల్డ్ మెడల్, కటా విభాగం లో సిల్వర్ మెడల్
. అభిష్కిత్ – కూమిటే విభాగంలో సిల్వర్ మెడల్విజేతలైన విద్యార్థులు మరియు కోచ్ పూజ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ఆయన అభినందనలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి ప్రతిభను ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించి జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో కీర్తి తెచ్చుకో వాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, సామినేని మనోహర్, మాజీ కౌన్సిలర్ గుంజా ఏడుకొండలు, కారుపాటి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మూడు రోజుల బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ





**కర్నూలు, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ **(DLIC)** ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన బాలల సంరక్షణ కేంద్రాల సమగ్ర తనిఖీ కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ తనిఖీ కార్యక్రమం జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమీర్ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. కమిటీ సభ్యులు ఈ మూడు రోజులలో మొత్తం ఆరు బాలల సంరక్షణ సంస్థలను సందర్శించి సదుపాయాలు, రికార్డులు, పిల్లల సంక్షేమం వంటి అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పెద్దపాడు ప్రభుత్వ బాలికల గృహం, కర్నూలులోని ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహం, సి. క్యాంప్‌లోని శిశు గృహం (ప్రత్యేక దత్తత సంస్థ), గార్గేయపురం వద్దనున్న ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ గర్ల్స్, ఇన్ఫెంట్ జీసస్ హోమ్ ఫర్ బాయ్స్, పత్తికొండ ప్రభుత్వ బాలికల గృహం తదితర కేంద్రాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం, నివాసం, విద్య, ఆరోగ్య సంరక్షణ, వినోదం,



మానసిక శ్రేయస్సు వంటి అంశాలపై విపులమైన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణలో మరియు సిబ్బంది పర్యవేక్షణలో పలు లోపాలు ఉన్నట్లు కమిటీ గుర్తించింది. సంబంధిత సంస్థల నిర్వాహకులు మరియు సిబ్బంది జువెనైల్ జస్టిస్ చట్టం **(JJ Act)** ప్రకారం మార్గదర్శకాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. డీఎల్ఐసీ కన్వీనర్ టి శారద మాట్లాడుతూ "పిల్లల సంరక్షణ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివి. వీటిలో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత తప్పనిసరి. ఈ తనిఖీ ద్వారా గుర్తించిన లోపాలపై నివేదికను సిద్ధం చేసి త్వరలో ఉన్నతాధికారులకు సమర్పిస్తాము. పిల్లల భద్రత, సంక్షేమంపై ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదు," అని అన్నారు. ఈ తనిఖీలు జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు, పారదర్శకత, మరియు పిల్లల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా స్థాయి ఇన్స్పెక్షన్ కమిటీ టి శారదా (జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), కమిటి సభ్యులు కె. మధు సుధాకర్ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు), ఎస్. మాధవి (జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు) , రాయపాటి శ్రీనివాస్ (ఎన్జీవో లయన్) డాక్టర్ మంజుష (తాండ్రపాడు మెడికల్ ఆఫీసర్) కె. చంద్రశేఖర్ ( సైకాలజిస్ట్)
మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇన్స్టిట్యూషనల్ కేర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట నియోజకవర్గ బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 6: (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం తన నివాసంలో జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన 29 మంది బాధితులకు మొత్తం రూ.14,67,529 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ చెక్కుల పంపిణీలో జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 4 మంది, వత్సవాయి మండలా నికి చెందిన 12 మంది,పెనుగంచిప్రోలు మండలానికి చెందిన 9 మంది, జగ్గయ్యపేట మండలానికి చెందిన 4 మంది బాధితులు లబ్ధి పొందారు.ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, మల్లెల కొండయ్య, కర్ల జోజి, గుంజ ఏడుకొండలు, బెల్లం కోటేశ్వరరావు, కంభం పాటి పుల్లారావు, వంగూరి కోటేశ్వరరావు, గడ్డిపర్తి రాంబాబు, కారుపాటి ఏసుబాబు, కొత్తపల్లి సతీష్, పల్లెబోయిన నాగరాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, ములకాలపల్లి నవీన్, ముక్కు ప్రశాంత్, షేక్ ఉమ్మర్, మల్లెల సాయి, కొత్తపల్లి రాజు, షేక్ షాజహాన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**-జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమయానికి ఏర్పాటు చేసి, రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ అధికారులను ఆదేశించారు. గురువారం జేసీ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఏ ఓ, డీఎస్ఓ, డిఆర్డిఏ, ఏడీఎం, మార్కెఫెడ్, లీగల్ మెట్రాలజీ, డిటిసి, డిసిఓ, డీసీఎంఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ మాట్లాడుతూ గ్రేడ్–ఏ రకం వరికి క్వింటాల్‌కు రూ.2389/- మరియు కామన్ రకం వరికి రూ.2369/- చెల్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో బరువుమాపు పరికరాలు, తడిమాపు యంత్రాలు, తాగునీటి సదుపాయం, నీడ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, రైతులకు ఎం ఎస్ పి కంటే తక్కువ ధర చెల్లింపులు జరగకుండా కఠినంగా పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# నంద్యాల జిల్లా వాసులకు రైల్వే శాఖ శుభవార్త.

## నంద్యాల మీదుగా శబరిమల కు 10 స్పెషల్ రైళ్లు.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 6,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా వాసులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల మీదుగా కేరళలోని శబరిమలైకి10 స్పెషల్ ట్రైన్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు. తన విన్నపం మేరకు మచిలీపట్నం నుండి కొల్లంకు 5 స్పెషల్ రైళ్లు, కొల్లం నుండి నంద్యాల వైపు 5 స్పెషల్ ట్రెయిన్లు నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అధికారులు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. నంద్యాల నుండి బనగానపల్లి మీదుగా డిసెంబర్, జనవరి నెలలో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయని, నంద్యాల పార్లమెంటు పరిధిలోని అన్ని చోట్ల భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించాలనీ అయ్యప్ప భక్తులు ఈ రైళ్ల సేవలను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. రైలు నెంబర్ 07103 మచిలీపట్నం– కొల్లం ప్రతి శుక్రవారం డిసెంబర్ నెలలోని 5,12,19, జనవరి 9,16 తేదీలలో మచిలీపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు రాత్రి 8:40 కు కొల్లం కు బయలుదేరుతుందని, రైలు నెంబర్ 07104 డిసెంబర్ 7,14,21 జనవరి 11,18 తేదీలలో ప్రతి ఆదివారం కొల్లం నుండి ఉదయం 2:30 కు బయలుదేరి మరుసటి రోజున నంద్యాలకు ఉదయం 3:20 కు చేరుకుంటుందని ఆమె అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా ప్రజలకు నంద్యాల పార్లమెంట్ లో ఏర్పాటు చేసిన ఈ 10 స్పెషల్ రైళ్లకు కేంద్ర రైల్వే అధికారులు అనుమతి ఇచ్చినందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ధన్యవాదములు తెలిపారు.

# "భారత హాకీ చరిత్ర- ధ్యాన్ చంద్ జీవితం" పై వక్తృత్వ పోటీలు

## విజేతలుగా నిలిచిన అల్ సుమయ,ముస్కాన్ జవేరియా,మేఘన,జయ ప్రకాష్ రాజ్,ఆఫ్రిన్

**నంద్యాల బ్యూరో, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో గురువారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో "భారత హాకీ చరిత్ర – ధ్యాన్ చంద్ జీవితం" అంశంపై ఆంగ్లంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ఆంగ్ల ప్రొఫెసర్ ఐ. విజయభాస్కర రెడ్డి, డాక్టర్ రవి కృష్ణ వ్యవహరించారు. ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ సంఘం అధ్యక్షులు చాణక్య రాజు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో ఏడవ తేదీ ఎస్పీజీ మైదానంలో ఉదయం జరిగే హాకీ శతాబ్ది ఉత్సవాలలో వ్యాసరచన,వక్తృత్వ పోటీల బహుమతులు అందజేస్తామన్నారు. దేశ వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని 1000 హాకీ మ్యాచులు హాకీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని,నంద్యాలలో కూడా హాకీ మ్యాచ్ నిర్వహిస్తున్నామన్నారు. హాకీ క్రీడాకారులను సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కోశాధికారి అమిదేల జనార్ధన్,నంద్యాల హాకీ సంఘం ఉపాధ్యక్షులు స్టీఫెన్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి పత్తి రంగనాథ్ పాల్గొన్నారు.



భారత హాకీ చరిత్ర - ధ్యాన్ చంద్ జీవితం పై ఆంగ్లంలో వక్తృత్వ పోటీల లో ప్రసంగిస్తున్న విద్యార్థి. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన డాక్టర్ రవి కృష్ణ, విశ్రాంత ఆంగ్ల ప్రొఫెసర్ ఐ. విజయ భాస్కర్ రెడ్డి.




ప్రథమ బహుమతి సాధించిన అల్ సుమయ.

**వక్తృత్వ పోటీ విజేతలు**

గుడ్ షెపర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన అల్ సుమయ,ముస్కాన్ జవేరియా, మేఘన ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా,జయ ప్రకాష్ రాజ్, ఆఫ్రిన్ స్పెషల్ జ్యూరీ బహుమతులకు ఎంపికయ్యారు.

# 7 వ తేదీ ఉచిత మెగా వైద్య శిబిరం

**పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహణ**

**నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో**

**శుక్రవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు**

**చెవి ముక్కు గొంతు, స్త్రీ, ప్రసూతి వైద్యం,సంతాన లేమి,ఎముకలు కీళ్లు,జనరల్ మెడిసిన్ విభాగాలలో ఉచిత సేవలు: డాక్టర్ నెరవాటి వినోద్**

**ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి: డాక్టర్ రవి కృష్ణ.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో,నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో నవంబర్ 7వ తేదీ, శుక్రవారం ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 2 వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిర వివరాలతో కూడిన కరపత్రాలను గురువారం ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి నెరవాటి వినోద్ కుమార్,అమిదేల జనార్ధన్,డాక్టర్ నెరవాటి గగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ అరుణకుమారి,ఎముకలు,కీళ్ల వైద్యులు డాక్టర్ సుమన్ కుమార్, ప్రసూతి,స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఫాతిమాబి,జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ దేవేంద్ర నాయక్ లు రోగులను పరీక్షించి,ఉచితంగా వినికిడి పరీక్షలు,ఎముకల సాంద్రత పటిష్ట పరీక్షలు,రక్త పరీక్షలు,అవసరమైన వారికి అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేసి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో వినికిడి మిషన్ 30 శాతం రాయితీ తో తయారీ కంపెనీ అందజేస్తుందన్నారు. నంద్యాల పట్టణం,పరిసర ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆమె ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాదించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం ధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలను ఆదేశించారు. సదరు ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పునఃపరిశీలన అనంతరం ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ, ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, సంబంధిత స్కెచ్‌లు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని లేదా రెండు కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1629 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో ఐదు కేంద్రాల పేర్లను (శ్రీశైలం–4, బనగానపల్లె–1) మార్చడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 36 పోలింగ్ కేంద్రాల మార్పుకు ప్రతిపాదనలు



అందాయని, వీటిలో ఆళ్లగడ్డ–9, శ్రీశైలం–6, నంద్యాల–13, బనగానపల్లె–1, డోన్–7 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇక నూతనంగా 113 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని, వీటిలో ఆళ్లగడ్డ–13, శ్రీశైలం–8, నంద్యాల–48, బనగానపల్లె–29, డోన్–5, నందికొట్కూరు–10 కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కొత్త కేంద్రాలు ఏర్పాటయ్యాక జిల్లాలో మొత్తం 1742 పోలింగ్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాల్లో ఉండకుండా, అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే నూతన పోలింగ్ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలు లేదా కళాశాలల భవనాల్లో ఏర్పాటు చేయకూడదని, రాజకీయ పార్టీ ప్రతినిధులతో అనుబంధం ఉన్న ప్రైవేటు స్థలాలను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. పిఆర్‌పి యాక్ట్ 1950, సెక్షన్ 13(బి) ప్రకారం బిఎల్ఓలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓలు సరైన రీతిలో విధులు నిర్వర్తించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఓటర్ల జాబితాలో నమోదు, చేర్పులు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలను ఎన్నికల నిబంధనల మేరకు జాగ్రత్తగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల విభాగానికి సంబంధించిన ఆపరేటర్ పోస్టుల భర్తీని త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఉన్న ఒక పోలింగ్ కేంద్రం స్థానిక శాసనసభ్యుని ఇంటి సమీపంలో ఉందని, దానిని మార్పు చేయాలని కోరారు. అలాగే పాండురంగాపురం%-%బాపూజీ నగర్ ప్రాంతంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నందున అక్కడ ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రాల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు వేర్వేరుగా ఉండేలా చూడాలని సూచించారు. రాబోయే ఎన్నికల సమయంలో గర్భిణీ స్త్రీలకు హోమ్ ఓటింగ్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున ప్రసాద్ రెడ్డి, శివరాం రెడ్డి బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్, సిపిఐ తరపున నరసింహులు, బహుజన సమాజ్ పార్టీ తరపున కె. శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వీధిలైట్ల సమస్య పరిష్కరించాలి


**గ్రామాలలో సైడ్ కాలువల నిర్మాణం చేపట్టి మురుగునీటి సమస్యని పరిష్కరించాలి**




**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 6,(రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలంలోని గ్రామాలలో వీధిలైట్ల సమస్య సైడు కాలువల నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలన అధికారి వెంకటరామయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న యువజన సంఘం నాయకులు మహేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ,మల్లేష్ శేషయ్య ,నాగరాజు, వెంకటస్వామి, మద్దయ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ గ్రామాలలో స్థానిక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనేక చోట్ల వీధి దీపాలు వెలగక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చీకటి పడితే బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు మరియు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి సైడ్ కాలువలు వేయకుండా వదిలేశారని దీనివల్ల మురుగు నీరు రోడ్లపై పారుతుందని కొన్నిచోట్ల మంచినీటి పైపులైన్లు ఆ మురికి నీటిలోనే ఉన్నాయని దీనివల్ల ప్రజలు విపరీతమైన రోగాల బారిన పడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి ఆయా గ్రామాలలో పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా విధి దీపాలు సైడు కాలువల నిర్మాణం చేపట్టాలని పాడైన కరెంటు స్తంభాలను తొలగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు, అనంతరం పరిపాలనా అధికారి వెంకటరామయ్య మాట్లాడుతూ ఎంపీడీవో దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు

# సోమయాజులపల్లి గ్రామం వ్యవసాయ మార్గంలో రోడ్ నిర్మాణం కోసం అత్యవసర విజ్ఞప్తి

## రైతుల సంక్షేమ సంఘంసోమయాజులపల్లి గ్రామం,ఓర్వకల్ మండలం, కర్నూలు జిల్లా







**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు, ఓర్వకల్ మండలంలోని సోమయాజులపల్లి గ్రామం రైతులు ప్రస్తుతం తమ జీవనాధారమైన వ్యవసాయంలో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుటుంబాల ఆర్థిక భవిష్యత్తు మొత్తం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నా, పొలాలకు వెళ్లే మార్గం గుట్టలతో, పొదలతో, చెట్లతో కప్పబడి, వర్షాకాలంలో పూర్తిగా మారిపోతుంది. దీని వల్ల రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకువెళ్లడంలో, ఎరువులు మరియు విత్తనాల రవాణాలో తీవ్రమైన కష్టాలు పడుతున్నారు. ఫలితంగా పంటలు పాడవడం, ఖర్చులు పెరగడం, ఆదాయం తగ్గడం వంటి సమస్యలు కుటుంబాలపై భారమై, మానసిక ఒత్తిడి మరియు ఆర్థిక అస్థిరతకు దారితీస్తున్నాయి. వ్యవసాయం కేవలం పనికాదు అది గ్రామ ప్రజల జీవన విలువ, గౌరవం మరియు మనోబలం. ఈ దారిని సరిచేయడం అంటే కేవలం రోడ్డు వేయడం కాదు, రైతుల జీవితాల్లో ఆశ, ఆత్మవిశ్వాసం, భద్రతను నింపడం. కాబట్టి, రైతుల సంక్షేమ సంఘం తరపున రెవెన్యూ, పంచాయతీ మరియు ఆర్%ఆ%బీ శాఖల అధికారులను హృదయపూర్వకంగా కోరుతున్నాము ఈ వ్యవసాయ మార్గాన్ని పూర్తిగా శుభ్రపరచి, పక్కా రోడ్ నిర్మాణం తక్షణం ప్రారంభించాలి. ఈ రహదారి నిర్మాణం ద్వారా రైతుల రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, గ్రామ ఆర్థిక స్థితి బలపడుతుంది. ఇది గ్రామీణ అభివృద్ధి, యువతకు ఉపాధి, వలసల తగ్గింపు, మరియు సమగ్ర గ్రామ అభివృద్ధి దిశగా ఒక కీలక అడుగుగా నిలుస్తుంది. ఈ ప్రజావసర పనిని అత్యవసర ప్రాధాన్యతతో పరిగణించి, తక్షణ నిధులు మంజూరు చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అధికారులను వినమ్రంగా కోరుతున్నాము.

# రైతులు పంటలకు సరైన ఎరువులు తీసుకోవాలి సరైన సమయంలో వేయాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు,పసుపు పచ్చగా మారిన పొగాకు మొక్కలకు తీసుకోవాల్సిన చర్యలు: నివారణ–రీడోమిల్ –2gm/ఒక లీటర్ నీటికి లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్–2gm/ఒక లీటర్ నీటికి లేదా మెటాలాక్సిలే–2gmఒక లీటర్ నీటికి ,మొక్క యొక్క మొదలు భాగం తడిచేటట్లు మార్చి మార్చి వారం వ్యవధిలో పిచికారి చేయాలి. అలాగే అమోనియం సల్ఫేట్ 20%KG% ఒక ఎకరాకు చొప్పున మొక్కకు 5 ఐదు సెంటీమీటర్ల దూరంలో పొలం ఆరేలోపు వేసుకోవాలి. పొగాకు వాలిపోతున్న పొలంలో:రీడోమిల్ %Mg-2gam%/ఒక లీటర్ నీటికి మరియు 19:19:19 10gm/లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినచో పంటలు సాధారణ స్థితికి వస్తుంది, మండల వ్యవసాయ అధికారి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్. రైతులకు పంట ఎలా సాగు చేయాలి పంటకు సరైన సమయంలో ఎరువులు వెయ్యాలి అని తెలపడం జరిగింది

# చేవెళ్ళ ప్రమాదం లో మరణించిన కుటుంబాలను పరమర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి

**రూ 20 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం**

**పీఎంఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లలను ఆదుకుంట**

**రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

**చిప్ విప్ మహేందర్ రెడ్డి**





**యాలాల.. నవంబర్6 (రిపబ్లిక్ న్యూస్ )**
రోడ్డు ప్రమాదాలు చాలా మటుకు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని రాష్ట్ర చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తెలిపారు.గురువారం తాండూర్ నియోజకవర్గంలో 13 మంది మృతి చెందిన కుటుంబాలను మహేందర్ రెడ్డి నాయకులతో కలిసి పరామర్శించారు. తన వంతు సహాయంగా కుటుంబీకులకు రూ 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిప్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గతంలో ఆలూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఇలాంటి ప్రమాదాలన్నీ డ్రైవర్ల నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, విశ్రాంతి లేకుండా విధులను నిర్వహించడం, లారీల ఓవర్ లోడింగ్ తదితరులతో చోటు చేసుకుంటున్నాయని మహేందర్ రెడ్డి అన్నారు. పోలీస్ అకాడమీ మన్నెగూడ రోడ్డు గ్రీన్ ట్రిబ్యునల్ లో ఇచ్చి వలె సమస్య పరిష్కారమై పనులు ప్రారంభమైన నేపథ్యంలోనే ప్రమాదం చోటు చేసుకుంటున్నాయని ఇది అత్యంత బాధాకరమని మహేందర్ రెడ్డి వాపోయారు. తాను మంత్రిగా ఉన్నప్పుడే ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్లను గుర్తించమని అన్నారు. వికారాబాద్ – తాండూర్ రోడ్డుకు సైతం తాను మంత్రిగా ఉన్నప్పుడే నిధులు ఇచ్చి, పనులు జరిగాయని తన ఓటమి తర్వాత ఆ రోడ్డు పనులను పూర్తి చేసుకోలేక, అభివృద్ధి చేసుకోలేక పోయిందని పేర్కొన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కి వివరిస్తే చొరవతో ఈ పనులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో రోడ్ల విస్తరణతో పాటు రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని మహేందర్ రెడ్డి సూచించారు. ఇందుకు త్వరలో రోడ్డు భద్రత పై ప్రతి వ్యక్తికి అవగాహన కలిగేటట్లుగా చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అవగాహన కార్యక్రమాలు



ప్రారంభమైతాయని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,గడ్డలి రవిందర్, బిర్కిట్ రఘు,పరిమళ, అబ్దుల్ కవి,భగవాన్, అగ్గనూర్ సంకేత్, సిద్దు అయ్యా, ఆదమ్ ఖాన్ తదితరులు ఆయనతో ఉన్నారు.

# వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా

**జిల్లా విద్యుత్ అధికారి బి.సుదర్శనం**



**కోరుట్ల టౌన్, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** వేసవికాలంలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారి బి.సుదర్శనం అన్నారు. కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్ లో ఉన్న 33/11 కేవీ సబ్ స్టేషన్ లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నూతన 08 ఎంవీఏ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను జిల్లా విద్యుత్ అధికారి బి.సుదర్శనం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ ఇందుకు గాను ఏర్పాట్లు కొరకు విద్యుత్ శాఖ సుమారు రూపాయలు 95 లక్షలు వెచ్చించించిందని తెలిపారు. దీంతో రాబోయే వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో అంతరాయాలు లేని విద్యుత్ అందించడం సులభతర%శీ% అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూదన్, జగిత్యాల టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం, ఎంఆర్టీ డివిజన్ ఇంజనీర్ గోపికృష్ణ, కోరుట్ల ఏడీఇ బోప్పరాతి రఘుపతి, ఏఇ సల్వాజి శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ దుకాణం, అంగన్వాడీ కేంద్రాల ను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం విజయవాడ రామవరప్పాడు లోని రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణంలో కార్డుదారులకు అందుతున్న సేవలు, సరుకుల రిజిస్టర్లు పరిశీలించారు.తదుపరి, రామవరప్పాడులోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శిం చారు. అక్కడ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహార వివరాలను తెలుసుకున్నారు. చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య పరిస్థితిని పరిశీలించారు. చిన్నారుల మేధో వికాసానికి నిర్దేశిత పాఠ్య ప్రణాళికను కచ్చితంగా అమలు చేయించ డానికి, అలాగే ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు నాణ్య మైన సరుకులు సకాలంలో అందించబడుతున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడా పొరపాటు ఉండకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతుంటారు అని వివరించారు.ఝ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చేవెళ్ళ సంఘటన బాధాకరం

**యాలాల మండల కేంద్రం లో క్రొవ్వొత్తుల ర్యాలీ తో శ్రద్ధాంజలి**






**యాలాల.. నవంబర్ 6.(రిపబ్లిక్ న్యూస్ )**
చేవెళ్ల దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం అని అభం శుభం తెలియని అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఈ దుర్ఘటన ప్రజల మనసులను కలచివేసిందని దీనికి ప్రధాన కారణం అస్తవ్యస్తమైన రహదారి. ఏది ఏమయినా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం బాధాకరం. ఈ దుర్ఘటన లో మన తాండూర్ ప్రాంతానికి చెందిన 13 మంది చనిపోవడం దురదృష్టకరం, మనమందరం వారి కుటుంబాలకు అండగా ఉండే అవసరం ఎంతైనా ఉంది. కావునా ఈ దుర్ఘటన లో ప్రాణాలు కోల్పోయిన వారి ని తీసుకురాలేము. కావున వారి ఆత్మకు శాంతి చేకూరాలని గురువారం యాలాలమండల కేంద్రం లో బుధవారం క్రొవ్వోత్తుల ప్రదర్శన గాంధీ విగ్రహం నుండి పుర వీధుల గుండా సాగింది . ఈ సందర్భంగా మండల ప్రజలు, యువకులు, పిల్లలు, పెద్దలు స్వచ్ఛందంగా ఈ ర్యాలీ లో పాల్గొన్నారు. ముందుగా రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం యువకులు మాట్లాడుతూ ఏ సంఘటన జరిగిన జనాలు ఫోన్ లో వీడియో లు తీసుకుంటూ ఉన్నారని ఒక క్షత గాత్రుడు తెలిపాడని, ఫోన్ లో విడియోలు తీసుకోకుండా ఉంటే మరణాలను తగ్గించే అవకాశం ఎక్కువ గా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుగ్గప్ప, సిద్రాల శ్యామ్ ప్రసాద్, వెంకటయ్య, యాదప్ప, అన్నారం రాజు, హాజీపూర్ రవి, స్టూడెంట్ బాలు, ఇబ్రహీం, గడ్డం శ్రీనివాస్, బాలు, సాయి,సంగి సాయిలు, ఉప్పరి ఆంజనేయులు, ఉప్పలి నర్సిములు సంకరం లాలు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**గురువారం సాయంత్రం, సింగ్ నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేంద్ర నియోజకవర్గంలోని 57, 59, 25వ డివిజన్ ప్రాంతాల 8 మంది లబ్ధిదారులకు ?3,31,254 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%) చెక్కులు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా అందజేయ బడ్డాయి. ఎంఎల్ఏ బొండా ఉమా వ్యాఖ్యలు: సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన తర్వాత వైద్య ఖర్చులను తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసారని, ఆ దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మొత్తం 8 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేయబడ్డాయని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి అర్హుడికి సమయానికి సహాయం అందేలా చూస్తున్నాం అని, ముఖ్యమంత్రి సహాయనిధి కేవలం ఆర్థిక సహాయంమాత్రమే కాదు, ప్రజలకు ఆపద సమయం లో నిలిచే ఒక భరోసా అని తెలిపారు. తన గత శాసన సభ్యుడిగా (2014%–%2019) ఉన్న సమయంలో దాదాపు ?30 కోట్ల విలువైన సహాయాన్ని అందించినట్లు గుర్తుచేసి, ప్రజలకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని, ఈ విధమైన కార్యక్రమాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని తెలిపారు.అంతేకాకుండా, ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా దాదాపు 140 రకాల రోగాలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రతి వ్యక్తికి ?25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. లబ్ధిదారులకు అభినందనలు: సహాయం పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే బొండా ఉమా కు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కు, తెలుగుదేశం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు:ఆంధ్రప్రదేశ్ నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావుబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మరక శ్రీనివాస్ యాదవ్డైరెక్టర్ దొంగ అంజిబాబుడివిజన్ అధ్యక్షులు రాజాన బంగారం నాయుడు, మాచర్ల గోపి, మాచర్ల పావని, %జూఎ% ఫర్వీన్ తదితరులు

# ఎన్‌టీఆర్ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సిబ్బంది సిద్ధం కావాలి -జిల్లా కలెక్టర్ సూచన



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ్ అధికారులు మరియు సిబ్బందిని ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహనతో సిద్ధంగా ఉండమని సూచించారు.గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని కీలక సెక్షన్లు, SIR ప్రాధాన్యత, గత SIR (2002) అనుభవం, బూత్ లెవెల్ అధికారులు, EFఫారాలు, ఇంటింటి పరిశీలన, రాజకీయ పార్టీల భాగస్వామ్యం వంటి అంశాలను వివరించారు.కలెక్టర్ లక్ష్మీశ్ అధికారులు సమావేశంలో మాట్లాడుతూ, వా×= ప్రక్రియలోని ప్రధాన దశలపై పూర్తి అవగాహన కలిగి, వివిధ ఫారాల పరిష్కారం, EPIC కార్డుల జారీ వంటి అంశాలను సమీక్షిస్తూ, కార్యక్రమ విజయానికి దోహదం చేయాలని తెలిపారు. సమావేశంలో DRVO ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ పి. సలీమ్, డిప్యూటీతహసీల్దార్ ఎ.గోపాలర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో పొలం పిలుస్తోంది ఫీల్డ్ డే

**రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ ట్రైనింగ్ కార్యక్రమం**







**గుత్తి నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలంలోని కొత్తపే ట గ్రామం యొక్క వేరుశనగ పొలాలలో ఐ ఎన్ డి ఐ జి ఏపీ పొలం పిలుస్తోంది క్షేత్ర దినోత్సవం చేయడం జరిగిం ది.గుత్తి ఏడిఏ వెంకట రాముడు అధ్యక్షత మండలం వ్యవసాయ అధికారి ముస్తా క్ అహమద్ ఆధ్వర్యంలో జ రిగింది.అదే విదంగా రైతులకు జాతీయ ఆహార భద్రతా మిషన్ ట్రైనింగ్ కార్యక్రమం కొత్తపేటలో జరిగింది.ఈ ట్రై నింగ్ ప్రోగ్రాంలో ప్రధానంగా 2025 ఐ ఎన్ డి– జి ఏపీ పొ లంబడి 30 రైతుల వేరుశేన గ పొలాలో నుంచి పంపించి న నాలుగు విత్తన శాంపిల్ ఏపీ ఎస్ఓసీఏ గుంటూరు వారు ఎటువంటి హానికర కెమికల్స్ లేని పంటగా గు ర్తింపు అందుకున్న రైతులను ఏడిఏ వెంకటరాముడు ప్రశం సించారు.ఈ విధంగా పండిం చిన విత్తనాలు గౌతమపురి వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం ఎక్కువ ధరకు కొను గోలు చేయబోతున్నట్లు తెలి యచేయడం జరిగింది.అదే విదంగా నేచరల్ ఫార్మింగ్ వ సుంధర రైతులకు పెట్టుబడి లేని వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరి గింది.మరియు గుత్తి హార్టిక ల్చర్ ఆఫీసర్ మిత్రవిందా కొ త్తపేట గ్రామంలో మిరప పం ట పొలాలో సందర్శించి రై తుల పాటించవలసిన వ్యవ సాయ పద్ధతులు మరియు సూచనలు ఇచ్చారు.రైతుల తమ పంట పొలాల్లో రబీలో వేయవలసి పంటలకు జి ప్సం జింక్ ఎరువుల కొరకు ఆఫీసులోకి రిజిస్టర్ చేసుకొ వలసిందిగా తెలిపారు.నల్ల రేగడి నేలలో శనగ విత్తనా లు సబ్సిడీ కింద రైతులకు అందచేస్తామని అదేవిధంగా పత్తి కొనుగోలుకు ఆన్లైన్ అ ప్లై చేసుకోవడం తెలిపారు మరియు గుత్తి మండలంలో ఉన్న గౌతమపురి ఎఫ్ పీసీల్ రైతు వ్యవసాయ ఉత్పత్తిదా రుల సంఘం రబీలో వేరుశే నగ పంటకు విత్తనశుద్ధి,అ లాగే రైతుల ఇస్తున్న సేవల ను గుర్తుచేసి వినియోగించు కోవాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈ ఓ రాజ్యలక్ష్మి,అరుణ పొలం బడి కో ఆర్డినేటర్ నాగేష్,గౌ తమపూరి ఎఫ్ పి సి ల్ సతీ ష్,ఎఫ్ పి సి ల్ డైరెక్టర్ గోపా ల్ మరియు రైతు సహోదరు లు పాల్గొన్నారు

# మాజీమంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాల తో జగిత్యాల రాయికల్ నైట్ హాల్ట్ బస్సును ప్రారంభించిన జగిత్యాల ఆర్టీసీ డి ఎం



**రాయికల్ పట్టణం,నవంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**
ఎట్టాకేలకు జగిత్యాల్ రాయికల్ నైట్ హాల్ట్ బస్సు ప్రారంభించారు ఆర్టీసీ అధికారులు నిన్న రాత్రి అనుకోకుండా రాయికల్ బస్టాండ్లో 9:40 నిమిషాలకు జగిత్యాల నుండి వచ్చిన బస్సును చూసి ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు 3 నవంబర్ న కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజుతో వార్తాలోకం ప్రతినిధి గట్టులక్ష్మి నర్సయ్య మాట్లాడి జగిత్యాల డిపో మేనేజర్ కావాలని రాయికల్ బస్సు నడుపడం లేదని ఏమైనా మీ పేరు చెప్తున్నారని చెప్పడంతో అలాంటి ఉత్తరాలు నా దగ్గరికి ఇంతవరకు జగిత్యాల డి ఎం పంపలేదని వెంటనే రాయికల్ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు వ్రాసిన వినతి పత్రము వాట్సాప్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు జగిత్యాల ఆర్టీసీ డిఎం కలపనా మేడంలకు ఇచ్చిన వినతి పత్రాలను రీజినల్ మేనేజర్కు పంపడంతో చూసి రెండు రోజుల్లో బస్సు పంపిస్తామని హామీ ఇచ్చారు ఈ విషయంలో జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కుడా చాలా కృషి చేశారు ముఖ్యంగా రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ మహేందర్ బాబు ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు జగిత్యాల ఆర్టీసీ డిఎం కల్పన కు చెప్పి మాకు బస్సు కావాలని ప్రయత్నించారు జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి బస్ విషయంలో పూర్తి ప్రయత్నం చేసిందని రాయికల్ జగిత్యాల జిల్లా యూవత సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ తెలిపారు నిజానికి చెప్పాలంటే జీవన్ రెడ్డి ప్రతి విషయంలో సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ అధికారులకు మంత్రులకు వెంటనే లెటర్లు రాసి వారి పని అయ్యేదాకా సమస్య తీరేదాకా అతని పూర్తి నిమగ్నంఅయి ఉంటున్నాడు రాయికల్ కు వస్తే కాంగ్రెస్ కార్యకర్తలైన నాయకులైన జగిత్యాల రాయికల్ కొత్తపేట్ బస్సు కావాలని నైట్ హాల్ట్ బస్సు కావాలని చెప్పడంతో ఈ బస్సు వచ్చేదానికి కారణం కూడా అయిందు ఎది ఏమైనా రాయికల్ వరకు మాత్రం రాత్రి నైట్ బస్సు వస్తుందని ప్రజలు సంతోషంగా ఉన్నారు అలాగే రాయికల్ హైదరాబాద్ బస్సును కూడా



జగిత్యాల ఆర్టీసీ డిఎం ను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు ఈ విషయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను జగిత్యాల ఆర్టీసీ డిఎం కల్పన మేడం అలాగే రీజినల్ మేనేజర్ రాజు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజీ మహేందర్ బాబు లకు రాయికల్ పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు







# త్యాగ వీరులకు లాల్ సలాం

## అమరత్వానికి 50 ఏళ్లు

**-ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్మారక సభ -సిపిఐ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహణ**






**నంద్యాల బ్యూరో నవంబర్ 06,(రిపబ్లిక్ న్యూస్):**

దోపిడి, పీడనాలు లేని నూతన ప్రజాస్వామ్యక విప్లవాన్ని విజయవంతం చేయడానికి కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తో సహా వందలాదిమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు వారు ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నో త్యాగాలు చేసి ప్రజల కోసమే చివరి వరకు నిలబడ్డారు నేలకొరిగిన విప్లవ సాంప్రదాయాలు విలువలు త్యాగాలు నిబద్ధత పయనంలో అసువులు బాసిన అమరవీరులకు లాల్ సలాం. నేలకొరిగిన విప్లవ వీరుల అమరత్వానికి 50 ఏళ్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరులను స్మరించుకుంటూ కర్నూలు పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, పిడిఎస్యు నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ కర్నూలు నంద్యాల జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. 1975 నవంబర్ 5న కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ బూటకపు ఎన్కౌంటర్లో అసువులు బాశారు.

### 50 ఏళ్ల త్యాగాల మందారాలు

కామ్రేడ్స్ నీలం రామచంద్రయ్య, చంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ల స్మృతిలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మిత్ర రచించిన "50 ఏళ్ల త్యాగాల మందారాలు" అరుణోదయ గానం చేసిన పాటలను విమలక్క ఆవిష్కరించారు.అందులో భాగంగా గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లా, ఉమ్మడి అనంతపురం జిల్లాల కార్యకర్తలతో వినాయక ఘాటు నుంచి సి క్యాంప్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామ్రేడ్ నీలం రామచంద్రయ్య కుటుంబ సభ్యులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కామ్రేడ్ నీలం రామచంద్రయ్య చిత్రపటానికి చిన్న కూతురు నీలం నిర్మలక్క, కోడలు నీలం పద్మావతి, జాతీయ ప్రతినిధి ప్రసాద్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి,అరుణోదయ సాంస్కృతి సమాఖ్య చైర్మన్ విమలక్క, చిట్టి పాటి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి మల్లికార్జున, నంద్యాల జిల్లా నరసింహులు, రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి, జాలయ్య, అంజయ్య పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తరువాత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో "50 ఏళ్ల నీలం రామచంద్రయ్య అమరత్వం" పుస్తకావిష్కరణ చేశారు.

ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన స్మారక సభలో వారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్ధ ప్రమాణాల ప్రకారం ఆలోచింపకుండా జనం కోసం పనిచేశారని రాష్ట్ర కమిటీ తరపున జై భీమ్ లు తెలియజేశారు. 50 ఏళ్ల తర్వాత చెరగని ముద్రలనే స్మరించుకుంటున్నామని కాలం పుత్రికల్ని నేల జన్మింప చేస్తుందని తెలిపారు. చోదక శక్తుల్ని కలికాలాన్ని ముందుకు నడిపిస్తారు వారే చరిత్ర నిర్మాణానికి ప్రతీకంగా పుట్టిన వ్యక్తులని కామ్రేడ్ నీలం రామచంద్రయ్య సమాజ విముక్తి కోసం కన్నీళ్లు కార్చే ప్రజల కోసం విప్లవోద్యపరంగా ఆవిష్కరించారన్నారు. పిడిఎస్ యూ జంపాల చంద్రశేఖర్ తో కలిసి స్మరించుకుంటున్నామని తెలిపారు. సమాజం దోపిడీకి పాలైన కారణంగా స్వార్థ కష్టాల నుంచి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు వైతాళికలు. 50 ఏళ్ల క్రితం ప్రజల కోసం నిలబడ్డ వ్యక్తిని నిర్దాక్షణంగా కాల్చి చంపారు. సామాజిక వ్యవస్థ హింసించేది బాధించేది అయితే భూస్వాములు పెత్తందారులు పోలీసులు కలిసి మెదక్ జిల్లాలో వెంగళ రావు ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ చేసింది. అందులో భాగంగా అదే సమయంలో ఆంధ్రాలో దాదాపు 77 మందిని దొరికిన వాళ్లను దొరికినట్లు ఎన్కౌంటర్ చేశారు. దొరకని వాళ్ళు అజ్ఞాతంలోకి వెళ్లారు. 20 మంది సరెండర్ కావడానికి ఇష్టం లేక అండ్ గ్రౌండ్లకు వెళ్లారు. సామాజిక రుగ్మతలు పెరిగినప్పుడు విప్లవోద్యమం ప్రారంభం కాక తప్పదన్నారు. ప్రజా పోరాటాలతో పాఠాలు చెప్పడం వల్ల వారిని జ్ఞాపకం పెట్టుకున్నామని పిఓడబ్ల్యు పిడిఎస్యు అరుణోదయ వీరి అమరత్వానికి 50 ఏళ్లు. రాష్ట్రంలోని పరిణామాలను చూస్తుంటే ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి చూస్తున్నారన్నారు. ఆపరేషన్ కగారితో దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు ప్రజల సమస్యలను విస్మరించి ఈ దేశాన్ని కొంతమందికి కట్ట పెట్టాలని చూస్తున్నారన్నారు. గిరిజనులకు చెందాల్సిన భూములను కొంతమంది పాలకులు కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. మద్యపానం గంజాయి తోటి రేపటి సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారనే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయమే మద్యపానమని తెలిపారు. మానవ సంబంధాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. 75 ఏండ్లు స్వతంత్ర భారతదేశంలో కులాల్లో తోటి రాజ్యమేలుతున్నారన్నారు. రాజ్యాంగంలోని అంశాలను తుంగలో తొక్కి జీవించే హక్కు కోసం పోరాడాల్సిన పరిస్థితి మనకి ఏర్పడిందని తెలియజేశారు. ప్రజల్ని గెలిపించాలని అనుకున్నప్పుడు అదే లక్ష్యం అవ్వాలని అప్పుడే మనం గెలుస్తామని ఆ తరువాత ప్రజల్ని గెలిపించుకుంటామన్నారు. కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నాయకులు ఇంతమంది నవంబర్ నెలలో అమరత్వం పొందాలని గుర్తు చేశారు. విప్లవ కారులందరూ ఒక చోటికి రండి మనం బలంగా యుద్ధం చేయవచ్చు ప్రజా పోరాటాలకు చావు లేదని తెలిపారు.

**అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు**

కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని బొల్లవరం గ్రామంలో కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా అమరవీరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులను స్మరించుకుంటూ జండా ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. జోహార్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు అరుణోదయ సాంస్కృతి సమాఖ్య కళాకారులతో నిర్వహించిన ర్యాలీని గ్రామ వీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్, విమలక్క, జయన్న గౌడ్, రమణారెడ్డి, శేషు ఫణి, సుజ్ఞానమ్మ, సుంకన్న, నాగరాజు, పులికిష్ట, వీర నారాయణప్ప, కోలుకొండ నాగేంద్ర , రాయుడు తదితరులు పాల్గొన్నారు.











printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# పర్మిషన్ లేని బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ నియోజకవర్గం లో 9 మండలాలు జోగిపేట ఎక్స్ చేంజ్ ఆఫీసర్గా సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న సాగర్ రెడ్డి వాళ్ల సిబ్బందితో నియోజకవర్గంలో ఉన్నటువంటి మండలాల నుంచి మొదలుపెడితే గ్రామాల వరకు అడ్డగోలు మద్యం అమ్మకాలు జరుగుతా ఉన్నాయి వాటిపై అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం గ్రామాలలో చాలీచాలని కూలి పనులకు వెళుతూ వచ్చినటువంటి కూలీల నుంచి మళ్లీ మద్యానికి బానిసలై మద్యం తాగడంతో కుటుంబం మొత్తం రోడ్డుపై పడే పరిస్థితి నెలకొంటుంది బెల్ట్ షాపుల ద్వారా వైన్స్ లకు వచ్చే ఆదాయము అధికారులకు వచ్చే ఆదాయం తెలిసినప్పటికీ కూడా ప్రజల శ్రేయస్సు కోసం పర్మిషన్ లేనటువంటి ప్రజలు వ్యతిరేకిస్తున్న సందర్భాల్లో ఎలాంటి బెల్ట్ షాపులు లేకుండా సీఐ వారి బృందం చొరవతో పర్యవేక్షణ చేసి పర్మిషన్ లేని బెల్ట్ షాప్ లపై కేసులు చేసి షాప్ లను మొత్తం తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామాలలోకి వెళితే చిన్న చిన్న పిల్లలు మద్యానికి బానిసలై పని చేయలేని పరిస్థితిలో ఉండి కుటుంబ భారంలో పూర్తిగా నిర్లక్ష్యంగా నిమగ్నమయ్యారు అది గ్రామాలలో బెల్ట్ షాపులకు పర్మిషన్ ఇవ్వడంతో వంద రోజులు బతకాల్సిన జీవితం 20 30 ఏళ్లకే మరణానికి ఒక కారణం మద్యం కాబట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ముందుగా బెల్టు షాపులను రద్దు చేస్తూ యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ పోరు గ్రామ ప్రజలకు అనుకూలంగా ఉంటూ ప్రతి గ్రామంలో అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించి మద్యానికి పాల్పడకండి ప్రాణాలు పోగొట్టుకోకండి అనే నినాదంతో ముందుకు సాగి సమస్యను అతి తొందరగా పరిష్కరిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు

# అవినీతి రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి

**వివిధ శాఖల్లో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6( రిపబ్లిక్ న్యూస్)**
అవినీతిని అంతమొందించి జిల్లాలో పారదర్శకత పాలనే లక్ష్యంగా ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది , అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల పట్ల ఉద్యోగులు జాలి కరుణ కలిగి ఉండి వృత్తిపట్ల నిబద్ధతగా ఉండాలన్నారు. పేదలను పీడించే అవినీతి ఉద్యోగుల భరతం పడతామన్నారు. ఉద్యోగులందరూ నీతి నియమాలు అలవర్చుకోవాలని సూచించారు. వీరి శాఖలో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ప్రభుత్వ ఉద్యోగులేనని తెలిపారు. అధికారులందరూ ఏకధాటిగా అవినీతిపై ఉక్కు పాదం మోపాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అనంతరం అవినీతిపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో , జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, మెదక్ ఆర్డిఓ రమాదేవి ,అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 7న వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష**



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్**
వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 11 వ జోనల్ మీట్






**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్**
ఈరోజు మెదక్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో రాజన్న సిరిసిల్ల జోన్ లో నీ బాలికల అండర్ 14,17,19 విభాగం సంబంధించిన గేమ్స్ ఈరోజు ప్రారంభం అయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మెదక్ %ఙూ% శ్రీ ప్రసన్న కుమార్ గారు ముఖ్య అతిథి గా హాజరయ్యారు,ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ మన దేశంలో మహిళలు పురుషుల కంటే కూడా స్పోర్ట్స్ లో ముందు ఉన్నారు అని అదేవిధంగా క్రికెట్ ప్రపంచ వరల్డ్ కప్ కూడా మహిళలు గెలవడం దేశానికి చాలా గర్వకారణం అని,విద్యార్థినులు మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని పేర్కొన్నారు,అదేవిధంగా మెదక్ టౌన్ %జ×% మహేష్ గారు మాట్లాడుతూ స్పోర్ట్స్ కోట నుంచి కూడా మంచి ఉద్యోగాలు సాధించవచ్చని,గెలుపు,ఓటములు సహజమని,గెలుపు ఓటములు జీవితంలో కష్ట సుఖాల లాగా అనుభవించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ ప్రత్యూష గారు,మెదక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ప్రిన్సిపాల్ లు రఘునందన్ , శ్రీనివాస్,సత్యవతి,సంధ్యారాణి, అనురాధ, శిరీష,%ూణఙాజు%,ఉపాధ్యాయులు,విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

# రేడియేషన్ భయం అవసరం లేదు

**ఎన్పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఇ బి.సుదర్శనం**



**కోరుట్ల టౌన్, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
విద్యుత్ సబ్‌స్టేషన్ల వలన రేడియేషన్ ఉత్పత్తి కాదని ప్రజలకు, వినియోగదారులకు, రైతుల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని ఎన్పీడీసీఎల్ జగిత్యాల ఎస్ఇ బి.సుదర్శనం అన్నారు. ఇటీవల కథలాపూర్ శివారులో నిర్మాణంలో ఉన్న టీజీ ట్రాన్స్ కో 220/132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పనులపై కొందరు చేసిన ఆందోళనలకు స్పందించిన ఎస్ఇ సుదర్శనం సబ్ స్టేషన్ నిర్మించాల్సిన స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ల వలన ఎలాంటి రేడియేషన్ ఉత్పత్తి కాదని. ప్రజలకు, వినియోగదారులకు, రైతుల ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని తెలిపారు. విద్యుత్ ప్రసార వ్యవస్థల్లో ఉండే మాగ్నెటిక్ ఫీల్డ్ స్థాయులు అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తిగా లోబడి ఉంటాయని రేడియేషన్ అనేది పూర్తిగా అపోహ మాత్రమేనని వెల్లడించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయిన తరువాత రుద్రంగి, కథలాపూర్, మేడిపల్లి, భీమారం, కోరుట్ల మండలాల పరిధిలోని గ్రామాలకు, పట్టణాలకు రైతాంగానికి స్థిరమైన విద్యుత్ సరఫరా లభిస్తుందని ఎస్ఇ సుదర్శనం వివరించారు. అంబారిపేట సబ్ స్టేషన్ పరిధిలో పోతారం గ్రామానికి నూతన 11 కేవీ బ్రేకర్ ఎన్ పీడీసీఎల్ ఎస్ఇ బి.సుదర్శనం ప్రారంభించారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్)**
గురువారం మెదక్ జిల్లా లోని నర్సాపూర్ నియోజకవర్గంలో నీ పెద్ద చింతకుంట , కూల్చారం మండలంలోని రాంపూర్, కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్, మెదక్ మండలంలోని మాచవరం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో సమీక్షించారు.ఈ సందర్భంగా హౌసింగ్ కార్యదర్శి వి.పి గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టని వారికి వారం రోజులు గడివిచ్చారు. వారం రోజుల తర్వాత కూడా ఇందిరమ్మ నిర్మాణం మొదలు పెట్టని యెడల లబ్ధిదారుల స్థానంలో వేరే లబ్ధిదారులకు కేటాయించే విధంగా చూడాలన్నారు. ఎంపిడిఓ లుతమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కౌట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అదేవిధంగా, మార్కౌట్ పూర్తి చేసిన గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు .జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో లక్ష్యాలు అధిగమించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అత్యంత వేగంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతుందని చెప్పారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. లబ్ధిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పిడి మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ డి ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

# కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6( రిపబ్లిక్ న్యూస్:**
జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణం కోసం ఆర్ అండ్ బి అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్.త్వరలో కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



# రామారావు పల్లె కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**కోరుట్ల టౌన్, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండలంలోని రామారావు పల్లెలో వడ్ల కొనుగోలు కేంద్రంను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే మిల్లులకు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లడుతూ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతి రోజు మిల్లులకు రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ వెంట మెట్ పెల్లి ఆర్డీఓ శ్రీనివాస్, మెట్ పెల్లి ఎమ్మార్వో, సొసైటీ సీఈఓ తాజుద్దీన్ బాబా, డీటీసీయస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగవద్దు

## డ్రగ్స్ నిర్మూలన, పోక్సో ల పై అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6( రిపబ్లిక్ న్యూస్ )** బాల్యవివాహాలు జరగవద్దనీ, డ్రగ్స్ నిర్మూలన, ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని, బాలల హక్కులను రక్షించాలని సూచించారు. డ్రగ్స్ నిరోధకం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించి యువతి యువకులు సన్మార్గం వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి శ్రేణి ఆర్డీవో మహమ్మద్ అహ్మద్ , జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సంక్షేమ శాఖ హేమా భార్గవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**రాయికల్ పట్టము నవంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్ అధ్యక్షతన పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో ఉన్న గ్లోరియస్ మైటీ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చి లో ధర్మపురి నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా పాస్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా పాస్టర్ చిగిరి రాయలింగు సాగర్ ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ గజ్జెల సమూయేలు సహ కార్యదర్శిగా పాస్టర్ ఇరుగురాల సైమన్ కోశాధికారిగా పాస్టర్ వింజమూరి సుధాకర్ రావు కార్యవర్గ సభ్యులుగా పాస్టర్ మొలుగురి రమేష్ పాస్టర్ మ్యాక మహేష్ పాస్టర్ బి సీమోను గౌరవ అధ్యక్షులు మహంకాళి మహేష్ లను ఏకగ్రీవంగా నియమించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రదర్ బడుగు లాజరస్ జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్ విరిగిరాల చంద్ర నీలయ్య తిమోతి జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పాస్టర్ దూలూరి ప్రసాద్ జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీడియా కో కన్వీనర్ ఆరెల్లి యదిద్య తదితర పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.

## భూపతిపూర్ లో మండల స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు





**రాయికల్ పట్టణం,నవంబర్ 06,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతి పూర్ ఉన్నత పాఠశాలలో రాయికల్ మండల స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్లు ఎం.ఇ ఓ. రాఘవులు తెలిపారు. ఇందులో భాగంగా అండర్ 14,17 బాల బాలికలకు పరుగు పందెములు, షాట్ పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్,, హైజంప్,పోటీలు నిర్వహించడం జరిగింది నిర్వహణలోమండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్,పీడీ, లు,పిఇ టి, లు రాజ్ గోపాల్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్,సుప్రియ, ప్రతాప్ గంగాధర్, రవీష్, సత్య,తుకారాం, లు పాల్గొన్నారు.

# ఆల్మయిపేట్ రోడ్డు ప్రజల ప్రాణాలు అరచేతి లో

**ఆందోల్ నియోజకవర్గం నవంబర్ 6( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామం మెయిన్ రోడ్ ఎంత భయంకరంగా తయారయిందంటే రోడ్డుపై నుంచి వెళ్తుంటే బైకులపై కానీ వేరే ఏదైనా బండ్ల మీద కానీ పోతే భయపడాల్సిన పరిస్థితి అవతరించింది అధికారులకు కనబడడం లేదా హైవే రోడ్డు పక్కన ఉన్న ఎల్లవేళలా ఉన్నత అధికారులు తిరుగుతూ ఉంటారు ఇటువైపు చూడరు రోడ్డు సమస్య పైన స్పందించరు ప్రాణాలతో చెలగాటమడే రోడ్డుగా తయారైంది గర్భవతులు పోతే ఏం జరుగుతుందో అనే భయాందోళన ఇలా చెప్తే చాలా ఉన్నాయి కానీ వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టి ప్రజలకు భరోసాఇవ్వాలని గ్రామస్తుల విజ్ఞప్తి



# చేవెళ్ల రోడ్డు ప్రమాద కుటుంబాలకు ప్రగాఢ సంతాపం

## జామియతె ఉలెమా-ఎ-హింద్ వికారాబాద్ జిల్లా విద్యా ఖర్చు సహాయం





**తాండూరు నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్)** చెవెళ్ల వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు వికారాబాద్ జిల్లా జామియతె ఉలెమా-ఎ-హింద్ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలిపారు. గురువారం జిల్లా అధ్యక్షుడు మౌలానా ముహమ్మద్ అబ్దుల్లాహ్ అజ్హర్ ఖాస్మీ వారి ప్రతినిధుల బృందం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. వీరి బృందం గురువారం తాండూరు ఇంద్రమ్మ కాలనీకి చెందిన మహ్మద్ ఖలీద్, లక్ష్మీ నారాయణపూర్‌కు చెందిన జి. శ్రీనివాస్ రెడ్డి, గుటాపూర్‌కు చెందిన చాంద్ పాషా,



పెర్కంపల్లికి చెందిన పాపయ్య గౌడ్ తదితరుల కుటుంబాలను పరామర్శించి, వారికి భరోసా కల్పించారు ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్లాహ్ అజ్హర్ ఖాస్మీ మాట్లాడుతూ..ఈ దుఃఖ సమయంలో జామియతె ఉలెమా-ఎ-హింద్ మృతుల కుటుంబాల దుఃఖాన్ని పంచుకుంటుందని తెలిపారు. అంతేకాకుండా, మృతుల పిల్లల విద్యా ఖర్చులన్నింటినీ జామియతె ఉలెమా-ఎ-హింద్ భరిస్తుందని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, వికారాబాద్ జిల్లా అంతటా నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హఫీజ్ అబ్దుల్ సలాం, మౌలానా అబ్దుర్రెహ్మాన్ అథ్హర్ ఖాస్మీ (ప్రధాన కార్యదర్శి), హఫీజ్ ముహమ్మద్ రయీసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారావుపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ నాగార్జున



**రాయికల్ పట్టణం,నవంబర్ 6, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ అల్లిపూర్ పరిధిలోని శ్రీ రామ్ నగర్, సింగరావుపేట గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ నాగార్జున ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఛైర్మెన్ యాదవనేని రాజలింగం, గిరుదవారు దేవదాస్ ,పాలకవర్గ సభ్యులు బత్తుల మహదేవయ్య, సంఘ కార్యదర్శి ఉపేందర్ సంఘ సిబ్బంది సురేష్, గంగాధర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ,మరియు రైతులు పాల్గొనడం జరిగింది

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం విద్యార్థులు




**రాయికల్ పట్టణం,నవంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్ జిఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో విజ్డం హై స్కూల్ రాయికల్ కి చెందిన 8 మంది క్రీడాకారులు 12 విభాగాల్లో పథకాలు సాధించి జిల్లాస్థాయి కి ఎంపికయ్యారు.పాలడుగు శ్రేష్ఠ డిస్కస్ త్రో గోల్డ్ దొంగ రేష్మ 200మీ రన్నింగ్ సిల్వర్ పడకంటి జాహ్నవి డిస్కస్ త్రో సిల్వర్ ,చిదుమల్ల శాన్విక100మీ, 200మీ, లాంగ్ జంప్ లో గోల్డ్ నోసిన మనీశ్వర్ సాయి లాంగ్ జంప్, హై జంప్ లో సిల్వర్ కొత్త అక్షిత్ లాంగ్ జంప్, హై జంప్ లో గోల్డ్, 200 మీ రన్నింగ్ లో సిల్వర్), కాసారపు మహీధర్ డిస్కస్ త్రో లో సిల్వర్ పథకాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఈ నెల 14,15 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారని ఎస్ జిఎఫ్ మండల కన్వీనర్ కృష్ణ ప్రసాద్, పిఈటీ రవిష్ తెలిపారు.ఎంపికైన క్రీడాకారులను విజ్డం హైస్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి అభినందించారు.

# మండల స్థాయి స్ జిఫ్ అథ్లెటిక్స్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ









**రాయికల్ పట్టణం,నవంబర్ 06, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల స్థాయిలో అథ్లెటిక్ పోటీలు భూపతిపూర్ జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్లో నిర్వహించారు. ఇందులో విద్యార్థులు పాల్గొని అండర్ 17 బాయ్స్ విభాగంలో జె సాయి ఆగస్త్యాన్ హై జంప్ 1స్ట్ ప్లేస్ 200 ఎ 1స్ట్ ప్లేస్ షార్ట్ పుట్ 2ండ్లిమండల స్థాయి

స్ జి ఫ్ అథ్లెటిక్స్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ తేదీ:- 06నవంబర్ గురువారం రోజున రాయికల్ మండల స్థాయిలో అథ్లెటిక్ పోటీలు భూపతిపూర్ జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్లో నిర్వహించారు. ఇందులో మన విద్యార్థులు పాల్గొని అండర్ 17 బాయ్స్ విభాగంలో జే సాయి ఆగస్త్యాన్ హై జంప్ 1స్ ప్లేసు 200 మీటర్స్ 1స్ట్ ప్లేసు షార్ట్ పుట్ 2ండ్ ప్లేస్. సాధించాడు బాలికల విభాగంలో హంసిని లాంగ్ జంప్ 1స్ట్ ప్లేస్ 200 మాత్ర 2న్డ్ ప్లేస్ సాధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూపతిపూర్ జడ్పీ హెచ్ స్ ప్రధానోపాధ్యాయురాలు, స్ జిఫ్ మండల కన్వీనర్ కృష్ణ ప్రసాద్ మరియు ఇతర పాఠశాలల పిఇటి లు పాల్గొన్నారుఈ విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జె తిరుపతిరావు ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్ రావు మరియు ఉపాధ్యాయులు అభినందించారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలించిన అధికారులు.

**అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అధికారులకు సహకరించిన సబ్బండ్ వర్గాల మహిళలు.**



**కరత్వాడ 06 నవంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** బోత్ మండలంలోని కరత్వాడ మారుమూల గ్రామంలో సబ్బండ వర్గాల మహిళలు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని, మహిళా సాధికారత, చైతన్యానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల. చంటి అన్నారు.బోథ్ మండలంలోని పునరావాస గ్రామమైన కరత్వాడలో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ మహిళలు కలిసి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అనువైన స్థలం కోసం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సిబ్బంది కృష్ణ, గ్రామ పెద్దలు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో యువకుడి అరెస్టు

## అడ్డుకోబోయిన ఇద్దరిపై కేసు నమోదు

**రాయికల్ పట్టణం, నవంబర్ 06,( రిపబ్లిక్ న్యూస్ )**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరపల్లి గ్రామానికి చెందిన దొంతి సాయి (23) హనీ యువకుడిని బుధవారం అరెస్టు చేసినట్లు అడ్డుకోబోయిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు, పోలీసుల కథనం ప్రకారం... రాయికల్, మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో సాయిపై గంజాయి కేసులు నమోదు కాగా.. అతను గత కొంతకాలంగా పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నాడు. అతని గురించి వెతుకుతుండగా బుధవారం ఉదయం దొంతి సాయి రాయికల్ బస్టాండ్ సమీపంలో ఒక టిఫిన్ సెంటర్లో టిఫిన్ చేయడానికి




వెళ్ళగా అదే సమయంలో అక్కడ ఉన్న కానిస్టేబుల్ వెంకటేష్ నిందితున్ని గుర్తుపట్టాడు. సాయి అక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేయగా అతన్ని అక్కడే పట్టుకొని.. బండిని అతన్ని నడపమని కానిస్టేబుల్ వెనుక కూర్చొని పోలీస్ స్టేషన్కు వెళ్ళమని చెప్పాడు, కేసు అవుతుంది జైలుకు పంపుతారని భావించి ఎలాగైనా ఆ కానిస్టేబుల్ ని ఏదో ఒకటి చేసి తప్పించుకోవాలని బండిని అధిక వేగంతో నడుపుతూ పోలీస్ స్టేషన్ వచ్చినా కూడా కానిస్టేబుల్ బండి ఆపమని అన్నా కూడా ఆపకుండా వేగంగా బండిని నడుపుతూ కుమ్మరి పెల్లి లోపలికి వెళ్లే దారిలో కింద పడేశాడు, కానిస్టేబుల్ కాళ్లకు చేతులకు గాయాలు అయినప్పటికీ సాయిని పట్టుకోగా... కానిస్టేబుల్ నుండి పారిపోయేందుకు చేతుని కోరకగా పోలీసు చేతికి గాయం అయింది, అంతలోనే రాయికల్ పోలీసులు లింగారెడ్డి, భుజంగరావు, అక్కడికి చేరుకున్నారు, సాయి నాన్న దొంతి మురళి, వరుసకు అన్న అయిన దొంతి నాగరాజులు సంఘటన స్థలానికి చేరుకొని మా వాణ్ని ఎలా పట్టుకుపోతావు అంటూ కానిస్టేబుల్ తో గొడవకు దిగి సాయిని తీసుకువెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో అక్కడికి వచ్చిన కానిస్టేబుళ్లు వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు, ఇట్టి సంఘటనపై కానిస్టేబుల్ వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఏపీఎస్ ఆర్టీసీలో 9 వేల ఉద్యోగాల భర్తీకి సిఫారసు..

**గత ప్రభుత్వ నిర్ణయాలపై బోర్డు సమీక్ష**

**కొనకళ్ల నారాయణ అధ్యక్షతన విజయవాడలో ఏపీఎస్ఆర్టీసీ పాలకమండలి సమావేశం**

**గత ప్రభుత్వ హయాంలోని అద్దె బస్సుల ఒప్పందాలపై సమీక్ష**

**విద్యుత్ బస్సుల అమలు, నిర్వహణ, చార్జింగ్ స్టేషన్లపై కీలక చర్చ**

**ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలపై సంఘాల నుంచి వినతులు**



**అమరావతి, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ప్రక్షాళన దిశగా నూతన పాలకమండలి కీలక అడుగులు వేస్తోంది. సంస్థలో ఖాళీగా ఉన్న 9 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయడంతో పాటు, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలపై సమీక్ష జరపాలని నిర్ణయించింది. నిన్న విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేస్తూనే, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కొనకళ్ల నారాయణ తెలిపారు. గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

**గత అద్దె బస్సుల ఒప్పందాలపై దృష్టి**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీకి అద్దె బస్సుల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా సుమారు 200 అద్దె బస్సుల లీజు పరిమితిని పెంచి, యజమానులకు లబ్ధి చేకూర్చడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని ప్రస్తుత పాలక మండలి అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో సమీక్షించి, వాస్తవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

**విద్యుత్ బస్సులు, ఉద్యోగుల సమస్యలపై చర్చ**
రాష్ట్రంలో డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా విద్యుత్ బస్సులను నడపాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, వాటి అమలు సాధ్యాసాధ్యాలపై బోర్డు చర్చించింది. విద్యుత్ బస్సుల నిర్వహణకు అవసరమైన ఉద్యోగ నియామకాలు, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. మరోవైపు, ఆర్టీసీలో నిలిచిపోయిన కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 9 వేలకు పైగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని బోర్డు తీర్మానించింది. ఉద్యోగులకు విలీనానికి ముందున్న అపరిమిత వైద్య సదుపాయాన్ని పునరుద్ధరించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాలు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశాయి.

**కొత్త డిపోలు, బస్టాండ్ల అభివృద్ధి**
ఈ సమావేశంలో పలు అభివృద్ధి ప్రతిపాదనలు కూడా చర్చకు వచ్చాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో కొత్త బస్ డిపోను నిర్మించాలని విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ప్రతిపాదించారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే స్థలం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే, విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లే అన్ని బస్సులు ఏలూరు కొత్త బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రతిపాదనలను బోర్డు సానుకూలంగా పరిశీలించింది.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

## ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక

**న్యూయార్క్, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర





కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

# వైసిపి హయాంలో గంజాయి అడ్డాగా విశాఖి

## డ్రగ్స్‌తో పట్టుబడిన వైసిపి యువనేత కొండారెడ్డి -అతడిపై ఎందుకు చ ర్యలు తీసుకోలేదన్న పట్టాభి

**అమరావతి, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్, పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని



అనుకుంటారా అంటూ ్ర÷ర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.
విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్ము వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సు ద్వారా జోరో వెస్ట్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కడా ఎ÷-లాస్టిక్ లేకుండా చూస్తున్నామని.. క్లే బాటిల్స్‌ను ఉపయోగిస్తున్నామని కొమ్మారెడ్డి పట్టాభి వెల్లడించారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య





**సంగారెడ్డి, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)** అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది. ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

## కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు




**అమరావతి, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో తగ్గనున్న విద్యుత్ భారం..

## ఈ నెల నుంచే కరెంట్ బిల్లుల తగ్గింపు

**అమరావతి, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**




రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల నుంచి కరెంట్ బిల్లులు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విధించిన అధిక ఛార్జీల భారాన్ని తొలగిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని చౌడువాడ, కింతలి గ్రామాల్లో బుధవారం నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎఫ్‌పీపీ (ఇంధన, విద్యుత్ కొనుగోలు సర్దుబాటు) ఛార్జీల రూపంలో యూనిట్‌కు 40 పైసలు అధికంగా వసూలు చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ప్రస్తుతం ఆ ఛార్జీని 13 పైసలకు తగ్గిస్తున్నామని, దీనివల్ల వినియోగదారులకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా 11 జిల్లాల్లో రూ. 250 కోట్ల వ్యయంతో 69 కొత్త విద్యుత్ ఉపకేంద్రాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు, రాష్ట్రంలోని 20 వేల ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై ఉచితంగా సౌరవిద్యుత్తు యూనిట్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల విద్యుదాఘాతానికి గురై మరణించిన ఇద్దరు కుటుంబ సభ్యులకు మంత్రి గొట్టిపాటి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను అందజేశారు.

# ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**అమరావతి, నవంబర్ 06 (రిపబ్లిక్ న్యూస్)**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# మళ్లీ దైవశక్తికీ .. దుష్టశక్తికి మధ్య ఫైట్!

ఈ మధ్య కాలంలో అతీంద్రియ శక్తులకు సంబంధించిన కథలు తెరపైకి వస్తున్నాయి. కథ ఏదైనా అది ఎక్కడో ఒక చోట దైవశక్తితో .. దుష్టశక్తితో ముడిపడి కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో జరిగే ఈ కథలకు, పురాణ సంబంధమైన సంఘటనలు తోడవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెరపై చోటుచేసుకునే వీఎఫ్ ఎక్స్ ను ఆడియన్స్ ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఈ తరహా కంటెంట్ తోనే ఇప్పుడు చాలా ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో ఒకటైన 'జటాధర' రేపు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ సినిమాకి. వెంకటేశ్ కల్యాణ్ – అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. టైటిల్ తోనే అందరిలో ఆసక్తిని రేకెత్తించిన సినిమా ఇది. అలాగే సుధీర్ బాబు లుక్ కూడా మంచి మార్కులను కొట్టేసింది. ఈ నేపథ్యంలో వదిలిన టైటిల్ .. కంటెంట్ పై కుతూహలాన్ని పెంచింది. ఇక చాలాకాలం తరువాత శిల్పా శిరోద్కర్ ఈ సినిమాలో ఒక ముఖ్యమైన పాత్రను చేయడం, ధన పిశాచిగా సోనాక్షి సిన్హా కనిపించడం ప్రత్యేకతను సంతరించుకుంది. లంకెల బిందెలు .. వాటికి కాపలాగా ధనపిశాచి ఉండటం, ఆ ధనం జోలికి అది ఎవరినీ రానీయకపోవడం వంటి జానపద కథలు మనం చిన్నప్పుడు చదువుకున్నాం. అలాంటి ఒక జానపద కథకి పురాణ సంబంధమైన నేపథ్యాన్ని జోడించి అల్లుకున్న కథ ఇది. అటు దుష్టశక్తికి .. ఇటు దైవశక్తికి మధ్య కథానాయకుడి సాహసాలు హైలైట్ గా నిలవనున్నాయి. ఈ సినిమాతో సుధీర్ బాబు హిట్ కొడతాడేమో చూడాలి మరి.




# గురుశిష్యుల మధ్య ఇగో వార్.. ఆసక్తికరంగా 'కాంత' ట్రైలర్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలున్నాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయడంతో ఆ అంచనాలు మరింత పెరిగాయి. "కాంత ప్రపంచం ఈరోజు ఆవిష్కృతమవుతోంది" అంటూ దుల్కర్ సల్మాన్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతాలలో ట్రైలర్‌ను పంచుకున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై తీవ్రమైన ఆసక్తిని రేపుతోంది. కథ మొత్తం ఓ సూపర్‌స్టార్ టి.కె. మహాదేవన్ (దుల్కర్ సల్మాన్), అతడిని తీర్చిదిద్దిన గురువు, దర్శకుడు అయ్య (సముద్రఖని) మధ్య సాగే అహంకారాల పోరు చుట్టూ తిరుగుతుందని స్పష్టమవుతోంది. "నిన్ను హీరోగా నిర్మాతలు అంగీకరించేలా చేశాను" అని అయ్య చెప్పడంతో మహాదేవన్ ఆయన కాళ్లపై పడి కృతజ్ఞత చాటుకునే సన్నివేశంతో ట్రైలర్ మొదలవుతుంది.
అయితే, ఓ పత్రికలో వచ్చిన వార్త, ఆ తర్వాత వచ్చే ఒక ఫోన్ కాల్ వీరిద్దరి మధ్య సంబంధాలను పూర్తిగా మార్చేస్తుంది. గురుశిష్యుల మధ్య అహంకారాలు తలెత్తుతాయి. తన గురువు అయ్యను పక్కనపెట్టి, మహాదేవన్ సినిమాను తన చేతుల్లోకి తీసుకుంటాడు. తాను సూచించిన క్లైమాక్స్‌తోనే సినిమా విడుదలవుతుందని తేల్చి చెబుతాడు. ఈ సూపర్‌స్టార్, దర్శకుడి మధ్య ఆధిపత్య పోరులో కథానాయిక (భాగ్యశ్రీ బోర్సే) నలిగిపోతుంది. ఒకవైపు దర్శకుడు చెప్పినట్టు నటిస్తానని ఆమె అయ్యకు మాట ఇస్తుంది, మరోవైపు సహనటుడు మహాదేవన్‌తో ప్రేమలో పడుతున్నట్టు కనిపిస్తుంది. ఈ ఉత్కంఠభరిత డ్రామాలో ఏం జరిగిందనేదే 'కాంత' కథ.
వాస్తవానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇప్పుడు ఈ నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామా, ఆ కాలంలోని సంప్రదాయాలు, ఆధునికత మధ్య సంఘర్షణను కళ్లకు కట్టినట్టు చూపిస్తుందని చిత్రబృందం చెబుతోంది. స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి డాని సాంచెజ్ లోపాజ్ సినిమాటోగ్రఫీ అందించగా, జాను చంతర్ సంగీతం అందించారు.





# కేజీఎఫ్ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూత



కన్నడ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన, చికిత్స పొందుతూ ఈరోజు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కన్నడ సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది.హరీశ్ రాయ్ అనేక కన్నడ చిత్రాల్లో విలక్షణమైన పాత్రలతో మెప్పించారు. ముఖ్యంగా 1995లో వచ్చిన 'ఓం' సినిమాలో డాన్ రాయ్ పాత్ర, ఇటీవలే విడుదలైన 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా పాత్ర ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. ముఖ్యంగా ఖాసిం చాచా పాత్రతో ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితులయ్యారు.గత మూడేళ్లుగా ఆయన క్యాన్సర్‌తో తీవ్ర పోరాటం చేశారు. తన అనారోగ్యం గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. 'కేజీఎఫ్' సినిమాలో తాను గడ్డంతో కనిపించడానికి వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ, "క్యాన్సర్ వల్ల నా గొంతు వద్ద వాపు వచ్చింది. ఆ వాపును కప్పిపుచ్చుకోవడానికే గడ్డం పెంచాను. విధిని ఎవరూ తప్పించుకోలేరు కదా" అని ఆయన చెప్పిన మాటలు అందరినీ కదిలించాయి.ఆయన అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో పలువురు కన్నడ నటీనటులు ముందుకు వచ్చి సాయం అందించారు. అయినప్పటికీ, క్యాన్సర్‌తో పోరాటంలో ఆయన ఓడిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!

చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.



# బచ్చన్ పాపకు నవంబర్ పరీక్షలు



మాస్ మహారాజా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీతో తన గ్లామరస్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి మనసుల్నీ ఎట్రాక్ట్ చేసిన భామ భాగ్యశ్రీ బోర్సే. నటిగా మిస్టర్ బచ్చన్ తో అరంగేట్రం చేసిన భాగ్యశ్రీ, రెండో సినిమాగా విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ చేసింది. ఈ రెండు సినిమాలూ సక్సెస్ అవకపోయినా భాగ్యశ్రీకి టాలీవుడ్ లో అవకాశాల పరంగా కొరత లేదు. తన అందం, అభినయం కారణంగా భాగ్యశ్రీ కి వరుస ఆఫర్లు వచ్చాయి. అందులో భాగంగానే తన వద్దకు వచ్చిన ఆఫర్లను అందుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు నవంబర్ లో చాలా పెద్ద పరీక్షనే ఎదుర్కోబోతుంది. అమ్మడు నటించిన సినిమాలు రెండు వారాలా గ్యాప్ లో వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన కాంత సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే.ే నవంబర్ 14న కాంత రిలీజ్ కాంత సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, మలయాళ భాషల్లో దుల్కర్ కు మంచి క్రేజ్ ఉండటంతో ఈ పీరియాడికల్ డ్రామాపై విపరీతమైన బజ్ నెలకొంది. కాంత మూవీలో భాగ్యశ్రీ నటిగా కనిపించనుండగా, ఈ క్యారెక్టర్ తో ఆడియన్స్ ను ఆకట్టుకుని మంచి రిజల్ట్ అందుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. అదే జరిగితే కాంత సినిమా భాగ్యశ్రీ ఖాతాలో తొలి హిట్ గా నిలుస్తుంది. కాంత రిలీజైన తర్వాత నవంబర్ లోనే భాగ్యశ్రీ నుంచి మరో సినిమా రానుంది. అదే ఆంధ్రా కింగ్ తాలూకా. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఓ హీరో అభిమాని జీవితం ఆధారంగా రూపొందింది. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ ఎనర్జిటిక్ రోల్ లో కనిపించనుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయితే అటు మాస్, ఇటు క్లాస్ ఆడియన్స్ కు అమ్మడు కనెక్ట్ అవుతుంది. పైగా ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో ఆంధ్రా కింగ్ తాలూకాపై మంచి అంచనాలున్నాయి. ఈ రెండు సినిమాలతో మంచి ఫలితాల్ని అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. వీటిలో ఏ ఒక్క సినిమా హిట్టైనా భాగ్యశ్రీ కెరీర్ కు బూస్టప్ దక్కినట్టే. మరి నవంబర్ నెల అమ్మడికి ఏ మేర కలిసొస్తుందో చూడాలి.

# రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి సెన్సార్ పూర్తి

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' విడుదలకు సిద్ధమైంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి %U/A% సర్టిఫికెట్ పొందింది. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ గురువారం అధికారికంగా ప్రకటించింది. సినిమా రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.
ఈ సందర్భంగా గీతా ఆర్ట్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. "'ది గర్ల్‌ఫ్రెండ్'కు %U/A% సర్టిఫికెట్ వచ్చింది. తీవ్రమైన డ్రామా, అందరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలు, అద్భుతమైన నటనను రేపు వెండితెరపై చూడండి" అని పేర్కొంది. ఈ చిత్రంలో రష్మికకు జోడీగా దీక్షిత్ శెట్టి నటించారు.
ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తన బాయ్‌ఫ్రెండ్ విక్రమ్ (దీక్షిత్ శెట్టి)తో కొంతకాలం బ్రేక్ తీసుకుందామని భూమి (రష్మిక) చెప్పే సంభాషణతో ట్రైలర్ మొదలవుతుంది. విక్రమ్ పాత్రలో అహంకారం, హింసా ప్రవృత్తి, స్వార్థం, అనుమానం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అతనితో టాక్సిక్ రిలేషన్‌షిప్‌లో చిక్కుకుని, బయటకు రాలేక సతమతమయ్యే అమ్మాయిగా రష్మిక పాత్రను పరిచయం చేశారు. ఈ బంధంపై అనుమానాలు వ్యక్తం చేసే స్నేహితురాలి పాత్రలో అను ఇమ్మాన్యుయేల్ కనిపించారు.

